Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com 11 మంగళవారం మార్చి 2025 సంపుటి :2 సంచిక: 167 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-






## అవసరమైతే ఢిల్లీలో ధర్నాకైనా వెనకాడం

2 లో

ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమిత నిధులు

అందుకే కేంద్రం సాయం కోరుతున్నాం

- ◆మోడీ ఇచ్చిన హామీ మేరకు నిధులు అడుగుతన్నం
- ◆39సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీ వెళతాం
- ◆మూసీకి నిధులు తెలస్తే కిషన్‌రెడ్డికి సన్మానం
- ◆మీడియా చిట్‌చట్‌లో సిఎం రేవంత్ వెల్లడి

## ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై చర్చకు పట్టు

- ● దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఇదే సమస్య
- ● లోక్‌సభలో ప్రస్తావించిన విపక్షనేత రాహుల్

న్యూఢిల్లీ,మార్చి10(తెలంగాణవీణ):

ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై పార్లమెంట్ ఉభయసభల్లో చర్చకు కాంగ్రెస్ పట్టుబట్టింది. దేశంలో ఆందోళను జరుగుతున్నాయని, దేశ వ్యాప్తంగా ఆందోళనలు రావడమే కాక, ప్రశ్నలు తలెత్తుతున్నాయని దీనిపై లోక్‌సభలో చర్చలు జరగాలని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ జాబితాలపై చర్చలు జరిగాలని ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేస్తున్నాయన్నారు. సోమవారం లోక్‌సభలో జీరో అవర్ సమయంలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. ' ఓటరు జాబితాలను ప్రభుత్వం తయారు చేయడం లేదన్న మీ వ్యాఖ్యలను మేం అంగీకరిస్తాం. కానీ దీనిపై చర్చ జరగాలని మేం డిమాండ్ చేస్తున్నాం. ' అని రాహుల్ అన్నారు. మహారాష్ట్రతో సహా ప్రతిరాష్ట్రంలో ఓటరు జాబితాలపై విపక్షాల నుంచి ఆందోళనలు వస్తున్నాయన్నారు. అంతకు ముందు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగతారాయ్ ఓటర్ల జాబితాల్లో కొన్ని అవకతవలకు ఉంటున్నాయని, ఒకే ఎలెక్టోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డు సంఖ్యలతో ముర్షిదాబాద్, బర్ధాన్ పార్లమెంట్ నియోజకవర్గాల్లోనూ , హర్యానాలోనూ ఓటరు కార్డులు ఉండటాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బయటపెట్టారని పేర్కొన్నారు.



## విద్యార్థులపై దయలేని కాంగ్రెస్ ప్రభుత్వం

2 లో



రేవంత్‌రెడ్డిలో మచ్చుకైన మానవత్వం లేదు-గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై కేటీఆర్ ఫైర్

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల కోసం నామినేషన్

నామినేషన్లు వేసిన విజయశాంతి తదితరులు

సిపిఐ నుంచి నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు

బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన దాసోజ్ శ్రవణ్

02

## చెరువులు నింపి నీరివ్వడంలో రేవంత్ సర్కార్ విఫలం

☛వరంగల్ జిల్లాలో లక్ష ఎకరాల్లో నీరందక ఎండిన పంటలు ☛దేవాదుల నీటిని విడుదల చేయకుండా తాత్సారం ☛మీడియా సమావేశంలో హరీష్ రావు విమర్శలు

జనగామ,మార్చి10(తెలంగాణవీణ):

ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకాక ప్రకృతిపై, ప్రతిపక్షాలపై నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పంటలు ఎండిపోతున్నా పట్టించుకోవడం లేదన్నారు. నీరందక ఎండిన పంటలకు ఎకరాకు 20వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ..



02



## 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

తొలిరోజు గవర్నర్ ప్రసంగం

అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,మార్చి10(తెలంగాణవీణ):

ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిజష్టుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తూ, గౌరవ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బ్జడెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ.యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుంది

ఎప్పుడు ఎవరికైనా అవకాశం వస్తుంది: విజయశాంతి

హైదరాబాద్,మార్చి10(తెలంగాణవీణ):

కాంగ్రెస్ పార్టీలో ఓ పద్దతి ఉంటుందని, పనిచేసే వారికి ఎప్పుడో ఒకప్పుడు ఎవరికైనా అవకాశం వస్తుందని నటి విజయశాంతి అన్నారు. ఒక ఆలోచన.. ముందుచూపుతో రాష్ట్ర ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేర్చుతుందని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.'నేను గతంలోనూ కాంగ్రెస్‌లో పనిచేశాను. కానీ, ఏనాడూ ఇది కావాలని పార్టీని అడగలేదు. పార్టీ హైకమాండ్ నాకు అవకాశం ఇచ్చినా.. నాకు వద్దు.. నేను ముందు పనిచేస్తా అని అన్నాను. గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేశాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చాను. పార్టీ హైకమాండ్ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటుందో ఎవరికీ తెలియదు. ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలనుకుంటుందో అదే ఇస్తుంది. పార్టీలో ఉన్నవారందరూ కాస్త ఓపిక పట్టాలి. పార్టీ నాకు ఎప్పుడు బాధ్యతలు అప్పగిస్తుందో.. అప్పుడే మాట్లాడాలి.. పని చేయాలి అని అనుకున్నాను. అవకాశం కోసం ఎదురు చూశాను. కాంగ్రెస్ పార్టీలో ఒక సిస్టమ్ ఉంది. అది మీరకుండా ప్రతిఒక్కరూ పనిచేయాల్సి ఉంటుంది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించే దిశగా పోరాడుతాం' అని అన్నారు.

## పన్నులు తగ్గించాలని కోరకండి

అలా చేస్తే సంక్షేమం ఆగిపోతుంది

పారిశ్రమ వర్గాలకు నితిన్ గడ్కరీ సూచన

న్యూఢిల్లీ,మార్చి10(తెలంగాణవీణ):

జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పరిశ్రమ వర్గాలకు సూచించారు. పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరం అన్నారు. కాబట్టి..జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కోరారు. ఒకవేళ పన్నులు తగ్గిస్తే.. మరింత తగ్గించాలని కోరతారని, ఇది మనుషుల మనస్తత్వమని ఆయన వ్యాఖ్యానించారు. తాము కూడా పన్నులు తగ్గించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నామని..కానీ దాని వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి..పేదల అవసరాలకు వినియోగించడం ప్రభుత్వ దార్శనికత అని మంత్రి అన్నారు.



మొదటి పేజీ తరువాయి

## ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై

# చర్చకు పట్టు

తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధి వర్గం దీనిపై కొత్త చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌ను కలుసుకుని ఓటరు జాబితాల్లోని తప్పులను చూపించినట్టు చెప్పారు. ఓటర్ల జాబితాలు ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించవలసి ఉందన్నారు. ముఖ్యంగా పశ్చిమబెంగాల్, అస్సోం అసెంబ్లీల ఎన్నికలు వచ్చే సంవత్సరం జరగనున్నం దున ఆయా రాష్ట్రాల ఓటర్ల జాబితాలను సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల్లో ఎన్నో అవకతవలు వెల్లువలా చోటు చేసుకున్నాయని, ఇప్పుడు అవే తప్పులు పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జరగడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విధంగా పొరపాట్లు ఎందుకు జరుగుతున్నాయో ఎలెక్షన్ కమిషన్ సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ మరో ఎంపీ కల్యాణ్ బెనర్జీ ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నిజాయితీగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ విఫలమైందని ఆరోపించారు. డూప్లికేట్ ఓటరు కార్డుల విషయమై అనేకసార్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెలుగు లోకి తెచ్చారని, దీనికి ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని ఎప్పుడూ ఒకేలా సమాధానం చెబుతోందని ఆక్షేపించారు. కమిషన్ ఇచ్చిన సమాధానం ఎన్నికల నిర్వహణ నిబంధనలను ఉల్లంఘిస్తోందని ధ్వజమెత్తారు. తప్పుల ఓటరు జాబితాలన్నవి తీవ్ర ఆందోళనకరమైన సమస్య అని, ఎన్నికల నిర్వహణ నిబంధనల్లో రూల్ 20 ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ సరిగ్గా వ్యవహరించడం లేదని, అందువల్ల కమిషన్‌పై సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాజ్యసభలో సోమవారం జీరో అవర్‌లో ఓటర్ల జాబితాల్లోని తప్పులపై విపక్ష నాయకుడు , కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చర్చను లేవదీయడానికి ప్రయత్నించగా దానికి అనుమతి లభించలేదు. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ ఈ సందర్భంగా చర్చకు అనుమతించక పోవడంపై వివరిస్తూ రూల్ 267 కింద డజను నోటీసులు వచ్చాయని, ఈరోజు జరగాల్సిన చర్చను పక్కన పెట్టి అత్యవసర అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశాయని, కానీ అవన్నీ తిరస్కరించడమైందని పేర్కొన్నారు. దాంతో విపక్షాలు వాకౌట్ చేశాయి. ' ఓటర్ల జాబితాల నుంచి అకస్మాత్తుగా, అనవసరంగా ఓటర్లను తొలగించడం, డూప్లికేట్ ఓటరు కార్డులు, తదితర కీలకమైన అవకతవకలు మన ఎన్నికల వ్యవస్థ సమగ్రతను దెబ్బ తీస్తుంది. దీనిపై తక్షణం అప్రమత్తం కావడంతోపాటు పార్లమెంట్‌లో సమగ్రంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఖర్గే తన ఎక్స్ పోస్టులో డిమాండ్ చేశారు. స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగాల్సిన ఎన్నికలకు ఈ భారీ ఎత్తున అక్రమాలు ప్రమాదకరంగా ఉంటున్నాయని హెచ్చరించారు. అందువల్ల పార్లమెంట్‌లో సమూలంగా చర్చ జరిగేలా చొరవ తీసుకోవడం మోడీ ప్రభుత్వానికి తప్పనిసరి అని సూచించారు. ప్రజాస్వామ్యం పైన, రాజ్యాంగం పైన ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని పరిరక్షించడం పార్లమెంట్ కర్తవ్యంగా ఆయన పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో డూప్లికేట్ ఓటరు కార్డులు ఉంటున్నాయని, ఇది ఓటరు గుర్తింపును, ఎన్నికల పక్రియను తీవ్రంగా అణగదొక్కడమేనని విమర్శించారు. మహారాష్ట్రలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల మధ్య కేవలం ఆరు నెలల్లోనే అకస్మాత్తుగా కొన్ని లక్షల ఓటర్లు జబాతాల్లో చేరడాన్ని ప్రస్తావించారు. ఈ అవకతవకలను తమ పార్టీ లేవదీసిందని పేర్కొన్నారు. ఓటింగ్‌కు వినియోగించేలా ఓటరు ఫోటోలతో కూడిన జాబితాలను ఎక్సెల్ ఫార్మేట్‌లో ఉంచాలన్న తమ డిమాండ్‌కు ఎన్నికల కమిషన్ ఇంకా స్పందించలేదన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల కోసం నామినేషన్

**హైదరాబాద్,మార్చి10(తెలంగాణవీణ):**

ఎమ్మెల్యేల కోటాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆ పార్టీ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా నామినేషన్ల కార్యక్రమం సాగింది. వీరికి సిఎం సహా మంత్రులు సంతకాలు చేశారు. మరోవైపు సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామపత్రాలు దాఖలు చేశారు. సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి కాంగ్రెస్‌కు 4, భారాసకు ఒకటి దక్కనున్నాయి. తమకు వచ్చే నాలుగులో ఒక సీటును పొత్తు ధర్మం ప్రకారం సీపీఐకి హస్తం పార్టీ కేటాయించింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుని కొత్తగూడెం సీటును కేటాయించింది. అప్పుడు తమకు రెండు అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ కొత్తగూడెం ఒకటే ఇచ్చి భవిష్యత్తులో ఎమ్మెల్సీ సీటు ఇస్తామని కాంగ్రెస్ సీపీఐకి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సీటును కేటాయించింది. ఇకపోతే బిఆర్ఎస్ నుంచి దాసోజ్ శ్రవణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట కెటిఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాసయాదవ్ తదితరులు వచ్చారు. మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి తదితరులు కూడా హాజరయ్యారు. దాసోజు గతంలో గవర్నర్ కోటాలో నియిమితులయినా గవర్నర్ ఆలస్యంతో ఆగిపోయింది.ఐదుసీట్లకు ఐదుగురే నామినేషన్లు వేయడంతో ఏకగ్రీవం కానున్నాయి. ఎన్నికలు నిర్వహించే అవకాశం రాకపోవచ్చు. ఇదిలావుంటే అసెంబ్లీలో ప్రస్తుతమున్న ఎమ్మెల్యేల బలం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీ సీట్లు దక్కనున్నాయి. అయితే పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్సీ సీటును సీపీఐకి కేటాయించింది. ఒక్క ఎమ్మెల్సీకి 21 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవసరం. ఇదిలా ఉంటే.. ఎమ్మెల్సీ టికెట్ మాజీ ఎంపీ విజయశాంతికి దక్కడం చర్చనీయాంశంగా మారింది. తొలి నుంచి ఎమ్మెల్సీ రేసులో రాములమ్మ పేరు లేదు. చివర్లో అనూహ్యంగా ఆమె పేరు తెరపైకి వచ్చింది. విజయశాంతి నేరుగా ఢిల్లీలోనే పార్టీ అగ్రనేతలతో చర్చలు జరిపి ఎమ్మెల్సీ టికెట్ సాధించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కోసం టికెట్ త్యాగం చేసిన వారికి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో పార్టీ హైకమాండ్ ప్రియారిటీ ఇచ్చింది. పార్టీ ఆదేశాల మేరకు అద్దంకి దయాకర్ తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ వదులుకోగా.. విజయ శాంతి మెదక్ ఎంపీ టికెట్ రేసు నుంచి తప్పుకున్నారు. ఈ క్రమంలోనే వీరి త్యాగాలను గుర్తించిన అధిష్టానం.. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చింది. సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యంను ఆ పార్టీ ప్రకటించింది. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించిన తర్వాత ఆయన పేరును రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటించారు.ప్రస్తుతం సీపీఐ నల్గొండ జిల్లా కార్యదర్శిగా, పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడిగా ఉన్నారు. సత్యం పేరును ఆ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి పల్లా వెంకట్‌రెడ్డి ప్రతిపాదించినట్లు సమాచారం. సీనియర్‌నేత చాడ వెంకట్‌రెడ్డి పేరునూ ప్రతిపాదించగా.. తాను పోటీలో ఉండటం లేదని ఆయన ప్రకటించారు. దీంతో సత్యం పేరును సీపీఐ రాష్ట్ర కార్యవర్గం ఖరారు చేసింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మునుగోడు స్థానంలో పోటీ చేయాల్సిందేనని సీపీఐ నల్గొండ జిల్లా నాయకత్వం పట్టుబట్టింది. పొత్తులో భాగంగా కాంగ్రెస్ కొత్తగూడెం స్థానాన్ని కేటాయించిందని వివరిస్తూ భవిష్యత్తులో వచ్చే ఎమ్మెల్సీ స్థానాన్ని ఇస్తామని నెల్లికంటి సత్యంకు పార్టీ నాయకులు హామీ ఇచ్చారు. ఆ మేరకు తాజాగా ఖరారు చేశారు. 1969లో జన్మించిన నెల్లికంటి సత్యం మునుగోడు మండలం ఎల్లలగూడెం గ్రామవాసి. పొలిటికల్ సైన్స్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. బీసీ వర్గానికి చెందిన ఆయనకు సీపీఐ ఉద్యమ నాయకుడిగా పేరుంది. 1985 నుంచి 2000 వరకు పార్టీ యువజన విభాగం ఏఐవైఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శిగా, అధ్యక్షుడిగా ఉన్నారు. 2010-2016 వరకు మునుగోడు మండల కార్యదర్శిగా, 2016 నుంచి నల్గొండ జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శిగా, 2020 నుంచి జిల్లా కార్యదర్శిగా ఉన్నారు. స్నేహధర్మాన్ని పాటిస్తూ ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి కాంగ్రెస్ కేటాయించింది. ఆ పార్టీ అగ్రనేతలు ఖర్గే, సోనియాగాంధీ.., సీఎం రేవంత్, ఉపముఖ్యమంత్రి భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ధన్యవాదాలు.

## అవసరమైతే ఢిల్లీలో

మొదటి పేజీ తరువాయి

# ధర్నాకైనా వెనకాడం

**హైదరాబాద్,మార్చి10(తెలంగాణవీణ):**

ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని.. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీ మేరకే నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు సీఎం చెప్పారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు దిల్లీ పోతాం.. తప్పేంటని సీఎం ప్రశ్నించారు. సందర్భం వస్తే నిధుల విషయంలో దిల్లీలోనైనా ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎల్పీలో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.'తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భయపెడతారనే ప్రభుత్వానికి బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకరించడంలేదని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మనోహర్ లాల్ ఖట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు. ఆర్‌ఆర్‌ఆర్ ఇచ్చామని మోదీ అన్నారని, అదే ఇవ్వమంటున్నామని రేవంత్ అన్నారు. 'జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోంది..కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడనిధ్వజమెత్తారు. ప్రాజెక్టులు ముందుకెళ్లకుండా అడ్డుకుంటోంది బిజెపి ఎంపిలేనని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేస్తానని రేవంత్ సవాల్ చేశారు. అఖిలపక్ష సమావేశానికి పిలిస్తే కిషన్ రెడ్డి రాలేదని ఆరోపించారు. తెలంగాణకు కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకుని వచ్చానని, కులగణన ప్రభావం వల్లే అన్ని పార్టీలు బిసిలకు టికెట్లు ఇచ్చాయన్నారు. మెట్రో తెచ్చానన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డినే నిధులు అడుగుతున్నాం. ఎన్‌హెచ్ భూసేకరణకు అడ్డుపడుతున్నది ఈటల రాజేందర్ కాదా? భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని అన్నప్పుడు మాతో కదా చర్చించాలి. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కిషన్ రెడ్డి ఎందుకు రాలేదు. కేసీఆర్ బాధపడుతారని కిషన్‌రెడ్డి రాలేదా? పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సమీక్ష పెడితే ఎందుకు రాలేదు? ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాజెక్టులు తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదు. హైదరాబాద్ అభివృద్ధిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలని మేం భావిస్తున్నాం. రాష్ట్రానికి నిధులు రాకూడదని భారాస చూస్తోంది. రాష్ట్రాభివృద్ధి, కేంద్ర నిధులపై చర్చకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సిద్ధం కావాలి. చర్చకు నేను, భట్టి విక్రమార్క రావడానికి సిద్ధంగా ఉన్నాం. అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తాం అని అన్నారు. భారాస హయాంలో పదేళ్లలో ప్రాజెక్టులు కట్టిఉంటే.. ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదు. మందకృష్ణ మాదిగ అంటే నాకు గౌరవం ఉంది. పోటీ పరీక్షల ఫలితాలకు.. రిజర్వేషన్లకు ఎలాంటి సంబంధం లేదు. మందకృష్ణ భాజపా నేతలా మాట్లాడితే ఎలా? గతంలో ఎప్పుడో వచ్చిన నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గకరణ అంశం వర్తించదు. ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో నాకు తెలియదు. కేటీఆర్, కిషన్‌రెడ్డి కలిసి తిరుగుతున్నారని నేను చెబుతున్నా' అని సీఎం పేర్కొన్నారు. అఖిల పక్ష సమావేశానికి పిలిస్తే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌లో ఉండి కూడా రాలేదని.. కేసీఆర్ బాధపడుతారని కేంద్రమంత్రి సహకరించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సబర్మతి, యమునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కుల గణన ప్రభావమే అన్ని పార్టీలు బీసీలకు టికెట్లు ఇచ్చాయన్నారు. హరీష్ రావు మోసం వల్లే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓడిపోయామని విమర్శించారు.'నేను రాష్ట్ర ముఖ్యమంత్రిని. కేసీఆర్‌ను ఓడించింది నేను. కేసీఆర్‌ను గుండుసున్నా చేసింది నేను. కేసీఆర్‌ను బండకేసి కొట్టింది నేను. అడ్డగోలుగా మాట్లాడడంలో కేసీఆర్‌కు మించినవాళ్ళు ఎవరున్నారు.కేటీఆర్ స్థాయి ఏంటి. కేసీఆర్‌కు బలుపు తప్ప ఏముంది. తండ్రీ కొడుకులకు బలుపు తప్పా ఏముంది.అసెంబ్లీలో అధికారపక్షం కంటే ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తున్నాం' అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షం లేని రాజకీయాలు చేయాలని తాము అనుకోవడం లేదన్నారు. వాళ్ళు మూసేసిన ధర్నా చౌక్ మేం తెరిచామన్నారు. విమర్శలు చేస్తే పరిశీలించుకుంటామని.. సలహాలు ఇస్తే తప్పకుండా స్వీకరిస్తామని వెల్లడించారు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. జీతభత్యాలు తీసుకొని పని చేయని వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. పార్టీ నిర్ణయాలు ప్రెసిడెంట్ తీసుకుంటారని.. అభ్యర్థుల ఎంపిక విషయంలో పూర్తి స్వేచ్ఛ పార్టీ అధ్యక్షుడికి ఉంటుందని తెలిపారు. పదేండ్లలో అప్పులు, తప్పులు తప్పా కేసీఆర్ ఏం చేయలేదన్నారు. అప్పుల విషయంలో కేసీఆర్ తప్పుడు లెక్కలు చూపెట్టారని దుయ్యబట్టారు.కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులు కాగ్ రిపోర్ట్ అసెంబ్లీలో బయట పెడుతామన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు దుర్మార్గులని మండిపడ్డారు. తెలంగాణలో శవాలు లేస్తున్నాయని తెలియగానే తీన్మార్ డాన్సులు చేస్తున్నారని.. పంటలు ఎండితే ప్రతిపక్షాలు సంతోష పడుతున్నాయని విమర్శించారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాధపడాలని.. ఇంత దుర్మార్గులు ప్రపంచంలో ఎవరైనా ఉంటారా అని అన్నారు. రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసు తిన్నది ఎవరని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఈ తలనొప్పులు ఉండకపోయేదన్నారు. ప్రగతి భవన్‌కు పిలిచి పంచభక్ష పరమాన్నాలు పెట్టింది ఎవరన్నారు. కరువు వస్తే ఇంత పంట పండుతుందా అని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# చెరువులు నింపి నీరివ్వడంలో రేవంత్ సర్కార్ విఫలం

ఎండల వల్ల పంటలు ఎండిపోతుంటే కేసీఆర్, హరీశ్‌రావు సంతోష పడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు .బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఎండలు కొట్టాయని.. కానీ ఆనాడు పంటలు ఎందుకు ఎండలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఈ రోజే ఎందుకు ఎండిపోతున్నా యని నిలదీశారు. కేసీఆర్ పాలనలో మండుటెండల్లో కూడా వాగులు, వంకలు, చెరువుల్లో నీళ్లు ఉండేవని.. ఒక్క ఎకరం కూడా ఎండకుండా పండిందని గుర్తుచేశారు. పాలన చేతగాక ప్రకృతిపై, ప్రతిపక్షాలపై నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని విమర్శించారు. దేవాదుల ఓ అండ్ ఎం కాంట్రాక్టర్‌కు రూ.7వేల కోట్ల బిల్లులు చెల్లించక పోవడం వల్ల 33 రోజులపాటు పంపుల మోటర్లు ఆన్ చేయలేదని హరీశ్‌రావు తెలిపారు. 33 రోజులు దేవాదుల పంపుల మోటార్లు ఆన్ చేసి ఉంటే రిజర్వాయర్లు నిండేవని.. పొలాలకు నీళ్లు వచ్చేవని తెలిపారు. రేవంత్ రెడ్డి చేసిన తప్పును ప్రకృతి మీద మోపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నీళ్లు ఇవ్వద్దని మోటార్లకు అడ్డంగా హరీశ్ రావు, బీఆర్ఎస్ నాయకులు నిల్చున్నారా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఫైనాన్స్‌లో బిల్లులు ఇవ్వాలంటే 20 శాతం కమిషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో భూములకు క్లియరెన్స్ ఇవ్వాలంటే 20 శాతం కమిషన్, మున్సిపల్ డిపార్ట్ మెంట్‌లకు, గేటెడ్ కమ్యూ నిటీలకు పర్మిషన్ ఇవ్వాలంటే 20 శాతం కమిషన్ అని ఇవ్వాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే వరంగల్ జిల్లాలో పంటలు ఎండి పోతున్నాయని అన్నారు. ఈసారి ప్రకృతి కనికరించిందని.. పోయినసారి కంటే సమృద్ధిగా వర్షాలు కురిశాయని పేర్కొన్నారు. వేలాది టీఎంసీల నీళ్లు గోదావరిలో కలిశాయని చెప్పారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చుక్క చుక్కను ఒడిసిపట్టాడని.. రేవంత్ రెడ్డి ఏమో నీళ్లను వృథాగా వదిలిపెడుతున్నాడని విమర్శించారు. గోదావరిలో ప్రవాహం ప్రారంభమైందని తెలివగానే మోటర్లు ఆన్ చేసి రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు నింపి ఉండాల్సిందని హరీశ్‌రావు అన్నారు. సకాలంలో ఓ అండ్ ఎం పనులు పూర్తిచేసుకుని ఎండాకాలం కోసం నీళ్లు సిద్ధం చేసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వంతో పోరాటం చేసి ఇరిగేషన్ మంత్రి, ఇరిగేషన్ సెక్రటరీ చుట్టూ తిరిగి వెంటపడి 30 రోజులకి ఏడు కోట్ల రూపాయలు విడుదల చేయించుకొని మోటర్లు రిపేర్ చేయించారని తెలిపారు. 33 రోజులు మోటర్లు బాగు చేసి భీమఘన్‌పూర్ నింపుకొని, చలి వాగు నింపుకొని, ధర్మసాగర్ నింపుకొని, గడ్డి రామారం నింపుకొని, బొమ్మకూరు నింపుకొని, తపాస్పల్లి దాకా నీళ్లు తెచ్చుకునే వాళ్లమని అన్నారు. ఇప్పుడు మోటార్ ఆన్ చేసినా నీళ్లు అందని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక వరంగల్ జిల్లాలోనే లక్ష ఎకరాలు ఎండిపోతున్నాయి అంటే.. ఇది ప్రకృతి వైపరీత్యం కాదు, రేవంత్ రెడ్డి చేతకానితనం, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం అని హరీశ్‌రావు పునరుద్ఘాటించారు. కృష్ణానదిలో రేవంత్ రెడ్డి గురువు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నీళ్లు దోచుకుంటుంటే కనీసం అడ్డుకునే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మౌనంగా ఉన్నారని.. ముఖ్య మంత్రి మాట్లాడలేదని మండిపడ్డారు. ప్రజాభవన్‌కు చంద్ర బాబు నాయుడిని పిలిచి ఆయన అడుగులకు మడుగులు ఒత్తింది రేవంత్ రెడ్డి అని విమర్శించారు. చంద్రబాబును ప్రశ్నించే దమ్ము రేవంత్ రెడ్డికి లేదని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో కుటుంబ సమేతంగా చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చాడని అన్నారు. రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నాడు కాబట్టే ఈరోజు నల్లగొండ జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయని హరీశ్‌రావు అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా మహబూబ్‌నగర్‌లో కూడా పంటలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. ఈరోజు నల్గొండ, మహబూబ్‌నగర్‌లో పంటలు ఎండిపోవడానికి ఆంధ్రప్రదేశ్ అడ్డగోలుగా కృష్ణానది జలాలను దోచుకోవడమే కారణమని తెలిపారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వల్ల, మోటార్లు సకాలంలో ఆన్ చేయకపోవడం వల్ల నీళ్లు రావడం లేదని అన్నారు. దేవాదుల ఫేజ్ 3 కూడా పూర్తయిందని.. ఫేజ్ 3 మోటార్ ఆన్ చేస్తే కూడా ఇంకెక్కువ నీళ్లు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. లక్ష ఎకరాల్లో పంట ఎండిపోతుంటే కాంగ్రెస్ నాయకులకు చీమ కుట్టినట్టయినా లేదా అని నిలదీశారు. వెంటనే దేవాదుల ఫేజ్ 3 మోటార్లను ప్రారంభించి పంట పొలాలకు నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. వానకాలం రైతుబంధు ఎగ్గొట్టినవ్, యసంగి రైతుబంధు పడలేదు, రుణమాఫీ కాలేదు, ఎరువుల తిప్పలు పోలేదు, మోటార్లు కాలిపోతున్నాయి. ఇంకా 400 కోట్ల రూపాయల సన్న వడ్ల బోనస్ పెండింగ్ ఉన్నాయి. యాసంగి పంట కోతకొచ్చినా ఇప్పటికీ వానకాలం పంట బోనస్ డబ్బులు ఇంకా రైతులకు పడలేదని మండిపడ్డారు. మీడియా సమావేశంలో పల్లారాజేశ్వర రెడ్డి, మధుసూధనాచారి పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# విద్యార్థులపై దయలేని కాంగ్రెస్ ప్రభుత్వం

**హైదరాబాద్,మార్చి10(తెలంగాణవీణ):**

విద్యార్థుల పట్ల దయలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు.ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ బాలికల ఆశ్రమపాఠశాలలో విద్యార్థిని అనుమానాస్పదంగా మృతిచెందిన ఘటనపై కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. గురుకులాలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడం పట్ల మండిపడ్డారు. గురుకులాల్లో మోగుతున్న విద్యార్థుల మరణమృదంగాన్ని ఆపడం చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చివరికి కనీస మానవత్వం కూడా లేదని తేలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థ కాంగ్రెస్ సర్కారు వల్ల ఆదిలా బాద్ జిల్లా ఇచ్చోడ మండలకేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో లాలిత్య చక్రం అనే మరో తొమ్మిదో తరగతి విద్యార్థిని అనుమానాస్పదంగా మృతిచెందడం తీవ్ర దిగ్భ్రాంతికరమని అన్నారు. కళ్ల ముందు విగతజీవిగా పడి ఉన్న బిడ్డ మృతదేహం చూసి గుండెలు పగిలిన తల్లిదండ్రులను ఓదార్చాల్సింది పోయి, పుట్టెడు దుఖంలో ఉన్న తండ్రిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం అత్యంత దుర్మార్గమని కేటీఆర్ మండిపడ్డారు. రోజురోజుకూ ప్రజల దృష్టిలో దిగజారిపోవడమే కాకుండా, కనికరం కూడా లేకుండా పోయిన కాంగ్రెస్ సర్కారు తీరును చూసి విద్యార్థుల తల్లిదండ్రులే కాదు, రాష్ట్ర ప్రజలు కూడా అసహ్యిం చుకుంటున్నారని అనినారు. ఈ దాష్టీకానికి విద్యాశాఖ మంత్రిగా విఫలమై, హోంమంత్రిగా కూడా అట్టర్ ఫ్లాప్ అయిన ముఖ్యమంత్రిదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. కేవలం 14 నెలల వ్యవధిలోనే ఒక రాష్ట్రంలోని గురుకులాల్లో 83 మంది విద్యార్థులు బలికావడం భారత దేశ చరిత్రలోనే ఓ చీకటి అధ్యాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పూర్తి అసమర్థత వల్ల జరుగుతున్న ఈ వరుస మరణాలు ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కారు చేసిన హత్యలే అని కేటీఆర్ అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వంపై హత్యానేరం కింద కేసులు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. బాలిక మరణంపై తల్లిదండ్రులు అనేక అనుమానాలు వ్యక్తంచేస్తున్నందున ఈ దారుణంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు కనీసం మంచి భోజనం పెట్టడం కూడా చేతకాని ప్రభుత్వం చివరికి వారి ప్రాణాలను కూడా బలితీసుకోవడం సంక్షోభంలో కూరుకుపోయిన విద్యావ్యవస్థకు అద్దం పడుతోందని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి అర్థాంతరంగా రాలిపోతున్న ఈ విద్యాకుసుమాల పాపం ముఖ్యమంత్రికి తగలక మానదని అన్నారు. దయ లేని కాంగ్రెస్ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని వ్యాఖ్యానించారు.

తెలంగాణవీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

తెలంగాణ వీణ



# హైదరాబాద్

## ఎస్సి వర్గీకరణ తర్వాతే గ్రూప్ 1,2 మరియు ఇతర నోటిఫికేషన్స్ లా రిజల్ట్స్ ప్రకటించాలి మాల యూత్ ఫెడరేషన్ చైర్మన్ మందాల భాస్కర్..

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో మాల యూత్ ఫెడరేషన్ , మాల స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్సమీట్ లో మాల యూత్ ఫెడరేషన్ చైర్మన్ మందాల భాస్కర్ , మాల స్టూడెంట్ జేఏసీ ప్రెసిడెంట్ మాదాసు రాహుల్ రావు , అంసా ఓయు ప్రెసిడెంట్ నామా సైదులు పాల్గొన్నారు. మాంధాల భాస్కర్ మాట్లాడుతూ నిన్న మంద కృష్ణ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ తర్వాతే గ్రూప్ 1,2 మరియు ఇతర నోటిఫికేషన్స్ లా రిజల్ట్స్ ప్రకటించాలి అన్నారు. గ్రూప్ 1,2 ఇతర పరీక్షాల ఫలితాలను నిలిపివేయాలి అనడాన్ని మేము మాల విద్యార్థులుగా , యువకులుగా తీవ్రంగా ఖండిస్తున్నాం , అలాగే మాదిగ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, ఎంఆర్పీస్ నాయకులూ మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం బిఆర్ఎస్ పార్టీ మాదిగ మాజీ ఎమ్మెల్యేలు ,మాల సామజిక వర్గానికి 5 % రిజర్వేషన్స్ ఎక్కువ అయ్యాయని చెప్తూ ఎమ్మార్పీస్ నాయకుల మాటలను బలపరుస్తూ మాట్లాడటం చాల సిగ్గుచేటు, మాలలను అవమానిస్తూ వారు ఇప్పటికి ఎక్కువ లబ్దిపొందారు మరియు వారికి 5 % ఎక్కువ అని మాట్లాడటంని తీవ్రంగా ఖండిస్తున్నాం.మాట్లాడే స్వేచ్ఛ ఉందికదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే బాగోదని బిఆర్ఎస్ పార్టీలోని మాదిగ నాయకులూ మాలలను అవమాన పరుస్తూ మాట్లాడే స్వేచ్ఛ ఆ పార్టీ లోని మాదిగ నాయకులకు ఉంది అంటే మాల నాయకులకు మాట్లాడే స్వేచ్ఛ ఆ పార్టీలో లేదా అని ప్రశ్నిస్తున్నాము , మీ పార్టీ నాయకులూ మాట్లాడిన తీరు మీ పార్టీ ఖచ్చితంగా మా మాలలను కావాలని అవమాన





పరిచినట్టుగా భావిస్తున్నాం మాల సామజిక వర్గం కోటాలో ఎమ్మెల్యే ,ఎంపీ ,ఎమ్మెల్సీ ,కార్పొరేషన్స్ చైర్మన్ లు అయినా వారంతా మాల సామజిక వర్గానికి అన్యాయం జరుగుతుంటే ఎందుకు మాట్లాడటం లేదు ,మీ పార్టీల్లో ఉన్న ఇతర కులాల నాయకులూ వాళ్ళ కులాన్ని మీదేసుకుని అన్యాయం జరుగుతుంటే ప్రశ్నిస్తున్నారు కదా మీకు ఎందుకు లేదు కులంపై ప్రేమ కులం కోటాలో పదవులు పొంది ,అధికారాన్ని అనుభవించిన మీరు ఎందుకు మాట్లాడటం లేదు కాంగ్రెస్ లో ఉన్న ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ , ఎంపీ లు కూడా ఎం మాట్లాడకుండా మౌనంగా ఉంటూ జాతి భవిష్యత్తుని నాశనం చేస్తూ నష్టం జరుగుతున్న కూడా ఎం మాట్లాడకుండా ఉంటె , మీ ఇంటి ముందు రేపటినుండి ధర్నాలు , ముట్టడులు , రాస్తారోఖోలో చేస్తామని హెచ్చరిస్తున్నాం . రిజర్వేషన్ సీట్లలో గెలిచి మాలాల పతనానికి కారణం అవుతున్న ఏ ఒక్కరిని కూడా ఈ సమాజం తిరగనివ్వం , రేపటినుండి మీ ఇళ్ళముందే టెంట్ వేసి నిరసన ప్రదర్శనలు చేస్తామని అన్ని పార్టీల్లోని మాల నాయకుల ఇళ్లను , కార్యాలయాలను ముట్టడిస్తాం అని హెచ్చరిస్తున్నాం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు , మంద కృష్ణ బ్లాక్మెయిల్ రాజకీయాలకి లొంగి 9 % రిజర్వేషన్స్ పెంచి తాను అడిగినట్లే ఏకసభ్య కమిషన్ గడువుని పెంచారు , మంద కృష్ణ అడిగినవన్నీ చేస్తూ మాలలకు వ్యతిరేఖంగా పనిచేస్తున్నారు వర్గీకరణ బిల్లు రాకముందే ఉద్యోగ ఫలితాలను అడ్డుకుంటూ బెదిరింపు చర్యలు చేస్తున్న వారికి బయపడి ఫలితాలను ఆపొద్దని కోరుతున్నాం , వర్గీకరణ జరిగిన తీరును పునర్పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నాం .ఫలితాలను షెడ్యూల్ ప్రకారమే విడుదల చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలనీ కోరుతూ, ఎలాంటి ఒత్తిడులకు తలొగ్గి ఉద్యగా ఫలితాల నిరయంపై వెనకడుగు వేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని డిమాండ్ చేస్తున్నాం , మొన్న జరిగిన ఎన్నికల ఫలితాలను దృష్టిలో పెట్టుకొని మాల విద్యార్థులు , యువకులతో పెట్టుకుంటే మొన్నటి ఫలితాలు రాబోవు ఎన్నికల్లో మల్లి పునరావృతం అవుతాయని హెచ్చరిస్తున్నాం మాల కులం లోని మేధావులు , నాయకులూ అన్ని పార్టీల్లో పదవులు పొంది రాజకీయనాయకులుగా మారి ఈరోజు మౌనం వహిస్తున్న అందర్నీ మాల జాతి గమనిస్తుంది , కావున పార్టీలు , అభిప్రాయభేదాలు ఎన్ని ఉన్న మాల కులం లోని అందరు ఏకం కావాల్సిన సమయం కాబట్టి అందరి ఏకం కావాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మద్దెల రాజు, సింగి శ్రీకాంత్, మాల శేఖర్, గండమల్ల శ్రీకాంత్, సంఖ్య శివకుమార్, సుధాకర్,గంగారాం,రఘు తదితరులు పాల్గొన్నారు..

## కౌకూర్ అభివృద్ధికి మైనంపల్లి అధిక ప్రాధాన్యత...

**తెలంగాణవీణ, మల్కాజిగిరి**

మల్కాజిగిరి నియోజకవర్గం కౌకూర్ , భరత్ నగర్ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నారనీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున్ తెలిపారు. సోమవారం కౌకూర్‌లోని భరత్ నగర్‌లోని ముప్పై అడుగుల ప్రధాన రహదారి విస్తరణ పనులను డిఇ రఘు,ఎఈ రవళి, వర్కఇన్స్ పెక్టర్ అఫ్రోజ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ కౌకూర్, భరత్ నగర్ అభివృద్ధికి మైనంపల్లి హన్మంతరావు ప్రత్యేక చొరవ తీసుకుని ఇక్కడి కాలనీల్లో మెరుగైన మౌళిక వసతులను కల్పిస్తున్నారన్నారు. దీర్ఘకాలికంగా నెలకొన్న రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయనీ, రోడ్డు విస్తరణ కొసం రూ. 35 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. రోడ్లు, మంచినీరు. వీధిదీపాల సమస్యలను పరిష్కరిస్తున్న మైనంపల్లి హన్మంతరావుకు స్థానిక కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.





## బోడుప్పల్ లో గాయత్రి మాత విగ్రహ ప్రతిష్ట..

**తెలంగాణ వీణ / బోడుప్పల్**

బోడుప్పల్ మున్సిపాల్టీ పరిధిలోని గాయత్రి మాత ఆలయం లో విగ్రహాన్ని సోమవారం వేద మంత్రాలు చదువుతూ ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా ఎం ల్ ఏ చామాకుర మల్లారెడ్డి అజరయ్యారు. ఈ కార్యక్రమం లొ మల్లరెడ్డి ఆలయం లొ ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ద్వారా ఆశీర్వాదం తీసుకొన్నారు కార్యక్రమం లొ పలువురు పండితులు పాల్గొన్నారు



## ఫోన్ ట్యాపింగ్ కేసులో తీర్పు వాయిదా

**హైదరాబాద్,మార్చి10(తెలంగాణవీణ):**

ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ముందస్తు బెయిల్ కోరుతూ రాధాకిషన్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. తీర్పును కోర్టు వాయిదా వేసింది. గతంలో చక్రధర్‌గౌడ్ ఫిర్యాదుతో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్‌పై పంజాగుట్టలో నమోదైన రెండో ఎఫ్ఐఆర్‌పై ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని రాధాకిషన్ రావు వేసిన పిటిషన్‌పైన సుదీర్ఘ వాదనల తర్వాత ఈరోజు వాదనలు ముగిశాయి. తీర్పును న్యాయస్థానం వాయిదా వేసింది. చక్రధర్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాధాకిషన్‌రావుతో పాటు మాజీ మంత్రి హరీష్ రావు సహా పలువురిపై కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ రాధాకిషన్ రావు తన వాదనలు వినిపించారు. కానీ ముందస్తు బెయిల్ ఇవ్వొద్దంటూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఈ కేసులో విచారణ జరపాలని, చాలా ఆధారాలను సేకరించాల్సి ఉంటుందని, కీలక అంశాలు వెలుగులోకి రావాలని ఈ క్రమంలో రాధాకిషన్‌కు బెయిల్ ఇవ్వొద్దని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరు వాదనలు విన్న కోర్టు తీర్పును వాయిదా వేసింది. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసు మొదటి ఎఫ్ఐఆర్‌లో జ్యుడిషియల్ రిమాండ్ నుంచి కొద్దిరోజుల క్రితమే రాధాకిషన్ బెయిల్‌పై బయటకు వచ్చారు. దీంతో రెండో కేసుకు సంబంధించి తనకు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు పూర్తి కాగా.. న్యాయస్థానం తీర్పు ఎలా ఉండబోతంది అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు ఉచిత చీరల పంపిణ కార్యక్రమంలో పాల్గొన్న కొలన్ హనుమంతు రెడ్డి .

**తెలంగాణ వీణ**

కుత్బుల్లాపూర్ నియోజవర్గంలోని 129 డివిజన్ సూరారం షాపూర్ నగర్ లో మాజీ కార్పొరేటర్ బట్ట పాల కృష్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉచిత చీరలు పంపిని జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నియోజకవర్గం ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి విచ్చేసి , ఆయన మాట్లాడుతూ మహిళలు ఒక శక్తి అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని ఇంక అన్ని రంగలో పాల్గొని వారి శక్తి ఏందో చూపాలని కొనియాడారు అనథరమ్ వారికి ఉచిత చీరాలు పంపిణి చెసారు.ఈ కార్యక్రమంలో బట్ట పాలకృష్ణ 129 సూరారం మాజీ కార్పోర్టర్,బట్ట వెంకటేష్ సూరారం కాంటెస్టేడ్ కార్పోర్టర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగిళ్ల శ్రీనివాస్,చౌడా శ్రీనివాస్, రజక్ ,మహిళా నాయకురాలు బట్ట లక్ష్మి, యాదమ్మా, వరలక్ష్మి మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు



## శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

**తెలంగాణ వీణ/నాచారం:**

నాచారం డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో బీజేపీ సీనియర్ నాయకులు జవాజీ శ్రీధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్మితమైన శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి,బీజేపీ తెలంగాణ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి శిల్ప రెడ్డి ,మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ,చంద్ర మౌళి, రాజిరెడ్డి,అభిషేక్,డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్,వై .సత్యనారాయణ అనిత పద్మారెడ్డి,కాటిపల్లి రవీందర్ రెడ్డి ,బెక్కరీ రవీందర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,ఉదయ్,ఓరుగంటి వెంకటేష్ ,మోర నర్సింహా రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,వెంకటేష్, బాలకృష్ణ,వరలక్ష్మి మరియు ఇతర నాయకులు ,స్థానికులు,అమ్మ వారి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనటం జరిగింది.



## ఘనంగా సిమెంట్ 35వ వార్షికోత్సవవేడుకలు..





**తెలంగాణవీణ, చర్లపల్లి**

బీచర్లపల్లి పారిశ్రామికవాడలోని భారత ప్రభుత్వ , ఐటీ మంత్రిత్వశాఖ పరిశోధన రంగ సంస్థ సెంటర్ ఫర్ మెటిరీయల్స్ ఫర్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ సి.మెట్ 35 వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి డీఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ బాల మురళికిష్ణ ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎ.శిదాసు ఫిళ్లై బ్రహ్మాస్ ఏరోస్పేస్ వ్యవస్థపక సీఇఓ, విశిష్ట అతిథిగా గ్రూప్ కోఆర్డినేటర్ సునితవర్మ, సి.మెట్ డైరెక్టర్ జనరల్ ఇమగేష్, మిడియా మాథ్యమదం ద్వార పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశిష్ట అతిధిగా డాక్టర్ ఆర్. బాలమురళికిష్ణ మాట్లాడుతూ అగ్రదేశాలకు దీటుగా భారతదేశం శాస్త, సాంకేతిక రంగంలో అద్భుత పురోగతి సాధిస్తున్నారు. సిమెట్ తయారుచేస్తున్న హాఫ్నియం స్పాంజ్ పదార్థం రాకెట్ నాజిల్ తయారీకి ఎంతగానో ఉపయోగపడుతున్నారు. దేశంలో ఈ లోహాన్ని తయారుచ చేసిన ఘనత సిమెట్ కే గర్వకారణమన్నారు. సిమెట్ తయారు చేసిన బ్యాటరీ పదార్థాలు, గ్రాఫిక్ పరిశుభ్ర లోహాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వాడుతున్న లోహాలు, ఖనిజాలు ఎలక్ట్రానిక్స్ పరికరాల్లో సెమికండక్టర్ల ఉపయోగం వాటి తయారీ వంటి అంశాలపై పలు సూచనలు చేశారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఎ. శివదాసు ఫిళ్లై మాట్లాడుతూ వనరులు సామర్థ్యం కాలుష్యాన్ని తగ్గించడం విలువైన పదార్థా పునరుద్ధరణ, ఆరోగ్య ప్రమాదాలను తగ్గించడంలో ఇ-వేస్తు మేనేజ్మెంట్ పట్ల ఆర్థిక విదానం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రీసైక్లింగ్ టెక్నాలజి పారిశ్రామిక వెత్తలకు బదలాయిస్తున్న సి మెట్ శాస్త్రవేత్తలను అభినందించారు. సిమెట్ వ్యర్థ ఎలక్ట్రానిక్ వస్తువులను రిసైక్లింగ్ చేసి బంగారం, వెండి, పర్లాడియం వంటి లోహాలను తయారు చేస్తుందనీ సిమెట్ డైరెక్టర్ జనరల్ ఇమగేష్ తెలిపారు. శక్తివంతమైన అయస్కాంతాలు, అరుదైన లోహాల ముడి పదార్థాల అభివృద్ధికై సిమెట్ శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నాడని,బ్యాటరీ పదార్థాలు, గ్రాఫిక్ వంటి అత్యాధినిక శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సి మెట్ సాధించిన పురోగతిని వివరించారు. సునిత వర్మ మాట్లఆడుతూ భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఐటీ మంత్రిత్వశాఖ మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమానికి డా.ఆర్ రతీశీ, రాజేష్ కుమార్, పారిశ్రామిక వెత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లు

## నేడు నామినేషన్ల పరిశీలన..13న ఉపసంహరణ-రెండు తెలుగు రాష్ట్రాల్లో పది స్థానాలకు పోటీ

## పోటీ లేకపోవడంతో ఏకగ్రీవం అయ్యే అవకాశం

**హైదరాబాద్/అమరావతి, మార్చి10(తెలంగాణవీణ):**

రెండు తెలుగు రాష్ట్రాల్లో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. స్వీకరణకు చివరి తేదీ కావడంతో ఆయా పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. దీంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యింది. తెలంగాణలోని 5, ఆంధ్రప్రదేశ్‌లోని 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. మంగళవారం నామినేషన్ల పరిశీలన జరుగనుంది. నామినేషన్లను పరిశీలించాక, ఈ నెల 13న నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి తేదీ. అయితే విపక్షం నుంచి పోటీ లేనందున ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. తెలంగాణలో ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశం, మిర్జా రియాజుల్ హసన్ పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. ఇందులో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఎ÷-గగె మల్లేశం గత ఏడాదే కాంగ్రెస్‌లో చేరారు. మిర్జా రియాజుల్ హసన్ మజ్లిస్ నేత కాగా, మిగిలిన ముగ్గురు బీఆర్ఎస్ నేతలు. అటు ఏపీలో జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్‌బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. దీంతో తెలంగాణలో ఐదు, ఏపీలో ఐదు స్థానాలకు ఇప్పటికే నోటిషన్ విడుదలైంది. ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో జనసేన తరపున నాగబాబు, టీడీపీ తరపున బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్, కావలి గ్రీష్మ, బీజేపీ అభ్యర్థిగా సోము వీర్రాజు పేర్లను ఖరారు చేశారు. ఇప్పటికే నాగబాబు నామినేషన్ వేయగా.. మిగిలిన నలుగురు అభ్యర్థులు ఈరోజు అసెంబ్లీ కమిటీ హాలులో నామినేషన్ వేశారు. పొత్తులో భాగంగా ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిలో జనసేన, బీజేపీ అభ్యర్థులు బరిలో దిగారు. ఇక మిగిలిన మూడు స్థానాల్లో ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల నడుమ సమతూకం పాటిస్తూ చంద్రబాబు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేశారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిని బీసీలకు కేటాయించగా.. ఒక స్థానాన్ని ఎస్సీ మహిళకు ఇచ్చింది. తెలుగుదేశం తరపున ఎమ్మెల్సీలుగా కావలి గ్రీష్మ, బీదా రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడు అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అభ్యర్థులకు మద్దతుగా నారా లోకేష్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, విష్ణుకుమార్ రాజు, రఘురామకృష్ణంరాజు, పితాని సత్యనారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పల్లా శ్రీనివాస్, టీడీ జనార్దన్, కురుగొండ్ల రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి తదితరులు వచ్చారు. అలాగే అసెంబ్లీ కమిటీ హాల్లో బీజేపీ అభ్యర్థి సోమివీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు గాను మూడు స్థానాల్లో కాంగ్రెస్ తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లు ఖరారయ్యాయి. పొత్తులో భాగంగా సీపీఐకి ఒక స్థానాన్ని కేటాయించింది. సీపీఐ తరపున నెల్లికంటి సత్యాన్ని బరిలోకి దిగారు. వీరంతా నేడు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీపీఐ నేతలు హాజరయ్యారు. అలాగే బీఆర్ఎస్ తన అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ కుమార్ పేరును ఖరారు చేయడంతో ఆయన నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు పాల్గొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించనున్నారు. 13న ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండగా.. ఆ తర్వాత అధికారికంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ప్రకటించనుంది.

# రాజకీయ నేతల భూకబ్జాలు

## హైడ్రా కమిషనర్‌కు ప్రజల ఫిర్యాదులు

**హైదరాబాద్,మార్చి10(తెలంగాణవీణ):**

అధికారాన్ని అడ్డుపెట్టుకొని మాజీ మున్సిపల్ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు కబ్జాలకు పాల్పడుతున్నారని, వారిపై ఫిర్యాదు చేసినా స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు. పాసు పుస్తకాలను సృష్టించి పాత లేఅవుట్లను చెరిపేసి పంట పొలాలుగా సాగు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. సోమవారం హైడ్రా నిర్వహించిన ప్రజావాణిలో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు.. లేఅవుట్లలో రహదారుల కబ్జాలు, పార్కుల ఆక్రమణలపై ఫిర్యాదులు చేశారు. మొత్తం 63 ఫిర్యాదులు అందుకున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్.. తుర్కయంజాల్, ప్రతాపసింగారం, బోడుప్పల్ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ప్రణయ్ హత్యకేసులో బాధితులకు న్యాయం: రంగనాథ్

**హైదరాబాద్,మార్చి10(తెలంగాణవీణ):**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. హత్య జరిగిన సమయంలో జిల్లా ఎస్పీగా పనిచేసిన రంగనాథ్ ఈ తీర్పుపై స్పందించారు. ఈ కేసులో కీలక విషయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. ఆలస్యం అయినా.. బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని చెప్పడానికి తాజా తీర్పు నిదర్శనం అన్నారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన అధికారులు, సాక్షులకు ఆయన అభినందలు తెలిపారు. ప్రస్తుతం రంగనాథ్.. హైడ్రా కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

# మాజీ సిఎం తనయుడి నివాసంలో ఇడి సోదాలు

**రాయపూర్,మార్చి10(తెలంగాణవీణ):**

ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేశ్ భగేల్ కుమారుడు చైతన్య నివాసంలో సోమవారం ఈడీ సోదాలు నిర్వహించింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో భాగంగా ఈ తనిఖీలు జరిగాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. మొత్తం 15 ప్రాంగణాల్లో సోదాలు జరిగాయి. వాటిలో భిలాయి ప్రాంతంలో ఉన్న చైతన్య భగేల్ నివాసం కూడా ఉంది. ఈ తనిఖీల నేపథ్యంలో భగేల్ కార్యాలయం నుంచి స్పందన వచ్చింది. 'ఏడు సంవత్సరాలు నడిచిన తప్పుడు కేసును కోర్టు కొట్టివేసింది. కానీ ఇప్పుడు ఈడీ అతిథులు వచ్చి భగేల్ నివాసంలో తనిఖీలు చేశారు' అని మండిపడింది. ఛత్తీస్‌గఢ్ (అఠఠజీబిబితిబణజీసఠ) మద్యం కుంభకోణంతో రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని ఆరోపణలు ఉన్నాయి. మద్యం సిండికేట్‌కు రూ.రెండువేల కోట్ల మేర లబ్ది చేకూరిందని ఈడీ గతంలో పేర్కొంది. దర్యాప్తులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో పాటు వ్యాపారవేత్తలను అరెస్టు చేసింది.

# పార్టీకోసం పనిచేసిన అనుభవం సోముది

## మంత్రి సత్యాకుమార్ యాదవ్ వెల్లడి

**అమరావతి,మార్చి10(తెలంగాణవీణ):**

ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీల్లో బీజేపీ తరపున సీనియర్ నాయకులు, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు నామినేషన్ వేశారని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. సీఎం చంద్రబాబు సహకారం ఆశీర్వాదం కోరడం జరిగింది.. బీజేపీ సిద్ధాంతంతో పార్టీ విస్తరణ కోరకు నిరంతరం సోము వీర్రాజు సేవలు అందిస్తున్నారని అన్నారు.. ఎమ్మెల్సీ స్థానానికి సరైన అభ్యర్థిగా అతడ్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. . గతంలో శాసన మండలి సభ్యుడిగా ప్రజా సమస్యలపై సోము పోరాటం చేశారు.. విశేష అనుభవంతో శాసన మండలిలో బీజేపీ అడుగు పెడుతుంది.. సంఖ్య బలం మండలిలో ఉందని వైసీపీ సభ్యులు వస్తున్నారు.. మండలిలో వారు చేస్తున్న అసత్య ప్రచారాన్ని మేము ఎండకడుతున్నాం.. అలాగే, సీనియర్ నాయకులు అయిన సోము వీర్రాజు మాతో పాటు గళం విప్పుతారు.. ఇక, స్వర్ణంధ్ర ప్రదేశ్ ని తీర్చిది÷-దదెందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది అని మంత్రి సత్య కుమార్ చెప్పుకొచ్చారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సోము వీర్రాజు మాట్లాడుతూ.. చంద్రబాబు ఆధ్వర్యంలో మేము కలిసి పని చేస్తామన్నారు. రెండోసారి కౌన్సిల్ సభ్యుడిగా ప్రవేశిస్తున్నాను.. కేంద్ర పార్టీ ప్రతిపాదన మేరకు సీఎం చంద్రబాబు అమోదించారు..

# జూన్ నాటికి పోలవరం ఎడమకాలువ పనులు

## నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు

**ఏలూరు,మార్చి10(తెలంగాణవీణ):**

పోలవరం ఎడమ కాల్వ పనులు ఈ ఏడాది జూన్ నెల నాటికి పూర్తి చేసి ఉత్తరాంధ్రకు సాగునీరు అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2026 జూన్ నాటికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఇవాళ(సోమవారం) పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మట్లాడారు. ఏడు వందల కిలోమీటర్ల ప్రవహించి రాయలసీమను సస్యశ్యామలం చేసే హంద్రీనీవా ప్రాజెక్టు పనులను వేగంగా చేపట్టామని మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తుచేశారు. పాలకొల్లు నియోజకవర్గ పరిధిలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో 99 పనుల కోసం రూ. 37.63 కోట్లు కేటాయించినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు. పాలకొల్లు పట్టణంలో పది వార్డుల ఏరియాను ముంచెత్తుతున్న దమయ్యపర్తి కోడు ప్రక్షాళనకు రూ. 14 కోట్లు మంజూరు చేశామన్నారు. రూ. 8 కోట్ల వ్యయంతో యలమంచిలి మండలంలో గోదావరి ఏటిగట్టు పటిష్టతకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వివిధ మురుగు కాలువల ప్రక్షాళనకు రూ. 16 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. కాజ, మాదవయ్యపాలెం స్లూయిస్ మరమ్మతులకు రూ. 9 కోట్లు అంచనాలతో ప్రతిపాదనలు చేశామని అన్నారు.చింతలపూడి ప్రాజెక్టు పనులు కూడా త్వరలో ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.


# అమరావతి నిర్మాణానికి పూర్తి సహకారం

## అంతర్జాతీయ రుణాల కోసం చేయూత

## ఇవేవీ అప్పల పరిమితిలోకి రావు

## ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడి

**న్యూఢిల్లీ,మార్చి10(తెలంగాణవీణ):**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని.. అందుకు అనుగుణంగానే రాజధానికి రుణాలు సమకూర్చే వ్యవహారంలో సహాయ సహకారాలు అందిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ)ల నుంచి తీసుకునే రుణాలు ఏపీ అప్పుల పరిమితిలోకి రావని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఈ రుణాలను ఆంధ్రప్రదేశ్ అప్పుల పరిమితిలోకి లెక్కించకూడదని నిర్ణయించినట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు లోక్‌సభలో వైకాపా సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ప్రకటించిన అమరావతి నిర్మాణానికి విదేశీ సంస్థల నుంచి తీసుకునే రుణాలు ఆ రాష్ట్ర అప్పుల పరిధిలోకి రావని అన్నారు. రాజధాని ప్రాంతంలో అత్యవసర మౌలిక వసతుల కోసం ఇప్పటివరకు ప్రత్యేక సాయం, గ్రాంట్స్ కింద ఏపీకి రూ. 2,500 కోట్లు ఇచ్చాం. అమరావతి సమీకృత పట్టణాభివృద్ధి కార్యక్రమం, అమరావతి సమ్మిళిత, సుస్థిర రాజధాని నగర అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి రూ. 6,700 కోట్ల చొప్పున రుణ ఆమోదం కోసం సాయం చేశాం. ప్రపంచ బ్యాంకు రుణం ఈ ఏడాది జనవరి 22 నుంచి, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణం ఈ ఏడాది ఫిబ్రవరి 10 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ రుణాలకు సంబంధించిన పంపిణీ ఇంకా జరగలేదు.ప్రస్తుత ప్రాజెక్టు మొత్తం వ్యయంలో 10 శాతానికి మించకుండా గరిష్ఠంగా రూ. 1,500 కోట్లు, ప్రత్యేక సాయంగా (గ్రాంట్) ఆంధప్రదేశ్‌కు 'కౌంటర్ పార్ట్ ఫండింగ్' సమకూర్చాలని కూడా నిర్ణయించాం. ఈ ప్రాజెక్టుకు అందిస్తున్న రుణాన్ని రాష్ట్ర రుణ పరిమితి (ఎఫ్ఆర్‌బీఎం)లో లెక్కించకూడదని నిర్ణయించాం. రుణం మంజూరు చేసేటప్పుడు రూపొందించిన మార్గదర్శకాలు, షరతులను అనుసరించి నిధుల వినియోగంపై పర్యవేక్షణ ఉంటుందని కేంద్ర మంత్రి లిఖితపూర్వకంగా వివరించారు.

# క్యాబ్ తరహా అంబులెన్స్ సేవలు

## కొత్త తరహా సేవలకు జెన్జో శ్రీకారం

**ముంబయి,మార్చి10(తెలంగాణవీణ):**

క్యాబ్ సర్వీసుల్లానే అంబులెన్స్ సర్వీలసులు కూడా అందుబాటులోకి రానున్నాయి. దీంతో ఇక దేశంలో అత్యవసర సమయాల్లో అంబులెన్సుల కోసం ఎదురుచూడాల్సిన అవసరం ఉండకపోవచ్చు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ సర్వీస్ ప్రొవైడర్ జెన్జో.. కొత్త తరహా సేవలకు శ్రీకారం చుట్టింది. క్యాబ్ తరహాలో కాల్ చేసిన 15 నిమిషాల్లోనే అంబులెన్సు సదుపాయాన్ని కల్పించేందకు 450 నగరాల్లో 25 వేల ప్రైవేటు అంబులెన్సులను ప్రారంభించింది. అత్యవసర సమయాల్లో స్పందించే తీరు, ప్రథమ చికిత్స, సీపీఆర్ శిక్షణ అందించేందుకు జొమాటో సహా ఇతర ఇ-కామర్స్ సంస్థలతో జట్టు కట్టినట్లు జెన్జో తెలిపింది. సాధారణంగా డెలివరీ సిబ్బందే ముందుగా స్పందిస్తుంటారని, అందుకే వారికి ప్రాణాలను కాపాడే పద్ధతులపై అవగాహన కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. డిజిటల్ టెక్నాలజీ సాయంతో మెడికల్ ఎమర్జెన్సీ సేవల మౌలిక సదుపాయాలను అందించడమే తమ లక్ష్యమని జెన్జో సహ వ్యవస్థాపకులు, సీఈఓ శ్వేత మంగళ్ తెలిపారు. ఇందుకోసం జాతీయ స్థాయిలో 1800 102 1298 టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఒకే తరహా ఛార్జీల విధానం ఉంటుందని పేర్కొన్నారు. తొలి 5 కిలోమీటర్లకు బేసిక్ అంబులెన్సు ధర రూ. 1500గా నిర్ణయించినట్లు తెలిపారు. ఆపై ప్రతి కిలోమీటరుకు రూ. 50 చొప్పున చెల్లించాల్సి ఉంటుదన్నారు. కార్డియాక్ అంబులెన్స్‌కు తొలి 5 కిలోమీటర్లకు రూ. 2500, ఆపై కిలోమీటరుకు రూ. 100 చొప్పున చెల్లించాలని కంపెనీ చెప్పారు. దేశంలో ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు బలోపేతం చేసేందుకు ఆస్పత్రులు, స్థానిక అధికారులు, కార్పొరేట్, ప్రైవేటు అంబులెన్సులతో జట్టుకట్టినట్లు కంపెనీ తెలిపింది. ఆయా అంబులెన్సుల్లో అత్యవసర సమయాల్లో అవసరమయ్యే ప్రాణ రక్షక పరికరాలతో పాటు, శిక్షణ పొందిన సిబ్బంది అందుబాటులో ఉంటారని జెన్జో పేర్కొంది. డిమాండ్‌ను బట్టి అంబులెన్సులు జోడిస్తామని, మరిన్ని నగరాలకు విస్తరిమస్తామని కంపెనీ తెలిపింది.

# కేంద్రీయ విద్యాయాల్లో ఎంపిల కోటా

## పునరుద్ధరించేది లేదన్న కేంద్రమంత్రి

**న్యూఢిల్లీ,మార్చి10(తెలంగాణవీణ):**

కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశాలకు పార్లమెంటు సభ్యులకు గతంలో ఇచ్చిన కోటాను పునరుద్ధరించే ప్రతిపాదన లేదని కేంద్రం తేల్చి చెప్పింది. లోక్‌సభలో జేడీయూ ఎంపీ రాంప్రీత్ మండల్ అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తూ బదిలీ అయ్యే ఉద్యోగుల పిల్లల విద్యావసరాలను తీర్చేందుకు కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటయ్యాయి. వీటి ద్వారా దేశవ్యాప్తంగా ఒకేరకమైన విద్య అందుతుంది. అయితే, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ఈ ప్రవేశాల్లో ఉండే ఎంపీ కోటా సహా పలు ప్రత్యేక ప్రొవిజన్లను గతంలో ఉపసంహరించుకుంది. ఈ ప్రత్యేక కోటాలు తరగతి గది సంఖ్యకు మించి ఉండటంతో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి అధికంగా ఉండేది. అందువల్ల తరగతి గదిలో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి ఆరోగ్యకరంగా ఉండేలా చూడటం, వ్యవస్థలో గుణాత్మక మార్పు తీసుకురావాలన్న జాతీయ విద్యా విధానం లక్ష్యానికి అనుగుణంగా ఉత్తమ అభ్యాసన ఫలితాలు సాధించేందుకు ఈ కోటాలను తొలగించారు. ప్రస్తుతం ఈ కోటాను పునరుద్ధరించే ప్రతిపాదన ఏదీ కేంద్రం వద్ద లేదు' అని విద్యాశాఖ మంత్రి పేర్కొన్నారు. కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశాలకు విద్యార్థులను సిఫార్సు చేసే పలు ప్రత్యేక కోటాలను కేంద్రం 2022 ఏప్రిల్‌లో రద్దు చేసింది.

# రూ.1.95 లక్షల కోట్ల పన్ను ఎగవేత

## ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడి

**న్యూఢిల్లీ,మార్చి10(తెలంగాణవీణ):**

ఈ ఆర్థిక సంవత్సరానికి గాను జనవరి నెల వరకు రూ. 1.95 లక్షల కోట్ల పన్ను ఎగవేతలు గుర్తించామని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్ సభలో వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను జనవరి వరకు.. 25,397 పన్ను ఎగవేత కేసులు నమోదయ్యాయని తెలిపారు మంత్రి. గత ఐదు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వ అధికారులు గుర్తించిన మొత్తం జీఎస్టీ ఎగవేత కేసుల సంఖ్య 86,711గా ఉందని.. వీటి మొత్తం విలువ రూ. 6.79 లక్షల కోట్లకు పైగా ఉందని మంత్రి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి వరకు, నమోదైన ఎగవేత కేసుల సంఖ్య 25,397 కాగా.. మొత్తం విలువ రూ. 1,94,938 కోట్లుగా ఉందని మంత్రి తెలిపారు. అదే సమయంలో, పన్ను ఎగవేత కేసులలో రూ. 21,520 కోట్ల వాలంటరీ డిపాజిట్ అయ్యిందని తెలిపారు. 2024 – 25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఐటీసీ మోసాల కేసులు 13,018 కాగా.. వీటి మొత్తం విలువ రూ. 46,472 కోట్లుగా ఉందని తెలుస్తోంది. వీటిలో రూ. 2,211 కోట్ల వాలంటరీ డిపాజిట్ జరిగిందని తెలిపారు మంత్రి పంకజ్ చౌదరి. జీఎస్టీ ఇన్వెస్టిగేషన్ వింగ్ డేటా ప్రకారం, 2023-24 ఆర్థిక సంవత్సరంలో, 20,582 ఎగవేత కేసులు నమోదు కాగా.. వీటి మొత్తం విలువ రూ. 2.30 లక్షల కోట్లు అని తెలుస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఎగవేత విలువ రూ. 1.32 లక్షల కోట్లు కాగా.. 2021-22లో రూ. 73,238 కోట్లు, 2020-21లో రూ. 49,384 కోట్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జీఎస్టీ పన్ను ఎగవేతలు నివారించడానికి కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పంకజ్ చౌదరి అన్నారు.

# శ్రీచైతన్య విద్యాసంస్థల పన్నుల ఎగవేత

## దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఐటి సోదాలు

**హైదరాబాద్,మార్చి10(తెలంగాణవీణ):**

దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్యాలయాలపై ఐటీ అధికారులు దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ పన్నులు చెల్లించకుండా ఎగవేస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, ముంబై సహా పలు ప్రాంతాల్లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్పొరేట్ కార్యాలయాలపై ఒక్కసారిగా దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ రిసీట్ ఇవ్వకుండా పెద్దఎత్తున ట్యాక్స్ ఎగ్గొడుతున్నట్లు సోదాల్లో అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ముందుగా హైదరాబాద్ మాదాపూర్‌లోని ప్రధాన కార్యాలయంలో సోదాలు నిర్వహించిన అధికారులు అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు సమాచారం. నంతరం వరసగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో, అలాగే దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య కార్పొరేట్ కార్యాలయాలపై దాడులు చేశారు. ఈ సోదాల్లోనూ పెద్దమొత్తంలో అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు తెలుస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నేరుగా నగదు తీసుకునేందుకు ఒక సాఫ్ట్వేర్.. అలాగే ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ కోసం మరో సాఫ్ట్వేర్ ఏర్పాటు చేసుకున్నట్లు ఐటీ అధికారులు నిర్ధారించారు. నగదు రూపంలో అధికంగా ఫీజులు వసూలు చేసి ప్రభుత్వానికి మాత్రం తక్కువగా చూపించారని ప్రాథమిక విచారణలో గుర్తించారని సమాచారం. అధికంగా ఫీజులు వసూలు చేస్తూ తప్పుడు లెక్కలు చూపించి పన్ను కట్టకుండా ఎగవేతకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే, ఐటీ అధికారులు ఈ వివరాలను అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

# నరసరావుపేట కోర్టులో పోసానికి బెయిల్

**పల్నాడు,మార్చి10(తెలంగాణవీణ)::**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసుల్లో సినీ నటుడు పోసాని కృష్ణమురళీకి స్వల్ప ఊరట లభించింది. పల్నాడు జిల్లా నరసరావుపేట రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో పోసానికి బెయిల్ మంజూరు అయ్యింది. పోసానికి బెయిల్ మంజూరు చేస్తూ నరసరావుపేట జూనియర్ సివిల్ జడ్జి ఆదేశాలు జారీ చేశారు. రూ. 10 వేల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని న్యాయమూర్తి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# నేను ఎవరి సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదు

## రాజకీయంగా ఫైట్ చేస్తా

## త్వరలో సినిమాల్లో కూడా నటిస్తున్నా : జగ్గారెడ్డి

**హైదరాబాద్,మార్చి10(తెలంగాణవీణ):**

తాను సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు. సోమవారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ... రాజకీయాల్లో ఫైట్ చేస్తానని.. త్వరలో సినిమాల్లోకి రానున్నట్లు ప్రకటించారు. అతి త్వరలో ఒక ప్రేమ కథ చిత్రంలో ప్రత్యేక పాత్ర పోషించనున్నట్లు ఆఫ్ ది రికార్డ్‌లో ఆయన వెల్లడించారు. సినిమాలో మాఫియాను ఎదురించి ఆడపిల్ల పెళ్ళి చేసే వ్యక్తి అతనే జగ్గారెడ్డి అని అన్నారు. ఈ మధ్య కాలంలో ఓ వ్యక్తి తన దగ్గరకు వచ్చి ఒక కథ ఉంది అని చెప్పారన్నారు. 'ఆ కథలో మీ పాత్ర ఉందని అన్నారు. ఆ సినిమాలో నటిస్తా అని చెప్పాను. ఈ కథలో నా ఒరిజినల్ క్యారక్టర్ కూడా ఉండబోతుంది. ఈ ఉగాదికి సినిమా కథ విని.. వచ్చే ఉగాదికి సినిమా పూర్తి చేస్తాం. పీసీసీ, సీఎం అనుమతి తీసుకొని నటిస్తాను' అని వెల్లడించారు. ఇక సినిమా పేరును కూడా ప్రకటించేశారు జగ్గారెడ్డి. అదే 'జగ్గారెడ్డి...వార్ ఆఫ్ లవ్' అనే టైటిల్‌ను ఖారారు చేసినట్లు తెలిపారు. ఇక రాజకీయ అంశాలపై మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక చూసి మైండ్ బ్లాక్ అయిందన్నారు. తాను రాజకీయంగా షాక్‌లో ఉన్నట్లు తెలిపారు. తన షాక్‌కు కాలం సమాధానం చెబుతుందన్నారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు జట్టి కుసుము అని తెలిపారు. అనుకోకుండా ఢిల్లీకి తెలంగాణ నుంచి నేతలు రాలేదన్నారు. 2017లో రాహుల్ గాంధీ సంగారెడ్డి సభను తానే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాటి కష్టాలు పరిణామాలు చెప్పాలని అనుకున్నానని.. దానిపై రాహుల్ గాంధీని కలిసేందుకు ఢిల్లీకి వచ్చినట్లు వెల్లడించారు. రాహుల్ గాంధీని సమయం అడిగానని అన్నారు.



కుసుమకు ఎమ్మెల్సీ ఇవ్వాలని పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, డిప్యూటీసీఎ భట్టి విక్రమార్కకు చెప్పానన్నారు. తాను ఢిల్లీకి వచ్చి కుసుమ అంశం మాట్లాడాలని అనుకున్నానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ అంశాన్ని ముందే చెప్పినట్లు తెలిపారు. తాను ఢిల్లీకి వచ్చినప్పుడు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ,కేసీ వేణుగోపాల్ లేరని జగ్గారెడ్డి వెల్లడించారు.

# వెంకట్రావుపేటలో కళంలో మిర్చిని తగులబెట్టన దండగులు

## సుమారు 11 లక్షల రూపాయల నష్టం

**కొత్తగూడెం,మార్చి10(తెలంగాణవీణ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం వెంకట్రావుపేటలో కళ్లంలో ఆరబెట్టిన మిర్చిని తగలబెట్టారు గుర్తుతెలియని దుండగులు. ఈ ఘటనలో సుమారు 70 క్వింటాల మిర్చి దగ్ధమైనట్లు రైతు పురుషోత్తం చెప్తున్నారు. ఇది ఎవరు చేశారో.. ఎందుకు చేశారో తెలియదని, ఆరుగాలం కష్టపడి పండించిన పంట అగ్నికి ఆహుతి అయిందని రైతు పురుషోత్తం కన్నీటి పర్యంతం అవుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం.. సుమారు 11 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తెచ్చారు. భారీగా మిర్చి దగ్ధం అవడంతో ఆ ఘాటుకి ఊర్లో జనం కొన్ని గంటల పాటు అతలాకుతులమయ్యారు. దేశానికి అన్నం పెట్టే రైతును ఇలా చేయడం ఏంటి..ఎవరు చేశారో ఆ దుండగులను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

# కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర బాధ్యతల స్వీకరణ

**కామారెడ్డి,మార్చి10(తెలంగాణవీణ):**

కామారెడ్డి జిల్లా ఎస్పీగా యం రాజేష్ చంద్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2015 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన రాజేశ్ చంద్ర ప్రస్తుతం ఎస్పీగా వ్యవహరిస్తున్న సింధు శర్మ నుంచి జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారిస్తామని నూతన ఎస్పీ వెల్లడించారు. ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.



# మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు

## నాటి పరిస్థితులను గుర్తుచేసుకున్న కేటీఆర్, హరీశ్‌రావు

**హైదరాబాద్,మార్చి10(తెలంగాణవీణ):**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో అత్యంత కీలకమైన ఘట్టాల్లో ఒకటైన మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు నాటి సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. అప్పటి కాంగ్రెస్ పాలకుల ఆంక్షలకు తట్టుకొని.. నిర్బంధాలకు ఎదురొడ్డి.. అరెస్టులను ఎదురించి.. లక్షలాది తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ట్యాంక్ బండ్‌పై గర్జించిన అపురూప సన్నివేశాలు ఇప్పటికీ కళ్ళ ముందు మెదులుతున్నాయని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో వివిధ పోరాట రూపాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అమరవీరులకు జోహార్.. జై తెలంగాణ అని వ్యాఖ్యానించారు. 'మిలియన్ మార్చ్'తో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడ్డ సందర్భమని హరీశ్‌రావు అన్నారు. ఆంక్షల పద్మవ్యూహాన్ని బద్దలుకొట్టుకుని లక్షలాదిగా జనం తరలివచ్చారని గుర్తుచేసుకున్నారు. స్వరాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమ ప్రస్థానంలో అదో కీలక ఘట్టమని వ్యాఖ్యానించారు. ప్రపంచ ప్రజా ఉద్యమాల సరసన తెలంగాణ ఉద్యమాన్ని నిలిపిన అసలు సిసలు ప్రజా విప్లవమని అన్నారు. ఆంక్షలు, నిర్బంధాల కట్టడిని చిత్తడి చేసి జలమార్గం గుండా టాంక్ బండ్ చేరుకొని, మిలియన్ మార్చ్ లో పాల్గొని నేటికీ 14 ఏళు పూర్తయ్యాయని అన్నారు. ఆ అపురూప దృశ్యాలు ఇప్పటికీ కళ్ళ ముందు కదలాడుతున్నాయని చెప్పారు. నాటి ఉద్యమ పోరాటాలు ఇంకా రగిలిస్తూనే ఉన్నాయని అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ ప్రజలు చూపిన తెగువకు, పోరాటానికి సెల్యూట్ అని అన్నారు. ప్రాణాలు సైతం అర్పించిన అమరులకు జోహార్ తెలిపారు.

# పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

**హైదరాబాద్,మార్చి10(తెలంగాణవీణ):**

మెడికల్ విద్యకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన తెలంగాణ మెడికల్ కాలేజెస్ (అడ్మిషన్ ఇన్‌టు పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులు) రూల్స్ 2017లోని కొన్ని నిబంధనలను సవాల్‌చేస్తూ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి ఈశ్వరయ్య దాఖలుచేసిన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ పిల్‌ను విచారించిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతోకూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ.. 'పిటిషనర్ ఉద్దేశం మంచిదే అనడంలో ఎలాంటి సందేహం లేదని పేర్కొంది. అయితే కోర్టు నిర్ణయాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే ఇతర అభ్యర్థుల వాదనలు వినకుండా ఇలాంటి విషయాలపై నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేసింది. ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ అధ్యక్షుడి హోదాలో జస్టిస్ ఈశ్వరయ్య ఈ పిల్ వేసినట్లు సమాచారం. పీజీ మెడికల్ అడ్మిషన్లలో మెరిట్ ఆధారంగా సీట్లు పొందిన రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందడానికి అనుమతించకుండా రిజర్వ్‌డ్ కేటగిరీలో ఎంచుకోవాలని నిబంధన విధించారు. దీంతో రిజర్వ్‌డ్ కేటగిరీలో సీట్లు తగ్గిపోతున్నాయని, ఈ నిబంధనను మార్చాలని ఆయన సుప్రీంకోర్టును కోరారు. ఈ అంశాన్ని పరిశీలించిన ధర్మాసనం ఇందులో విభిన్న సంక్లిష్టమైన అంశాలు ఉన్నాయని, ఎవరైనా బాధితులు వ్యక్తిగతంగా కోరితే కోర్టు ఆ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో టీజీఎడ్‌సెట్ 2025 నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 1వ తేదీన రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో ఎడ్ సెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు కన్వీనర్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో సెట్ ఛైర్మన్, కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 12 నుంచి మే 13వ తేదీ వరకు స్వీకరిస్తారు. రూ 250 అపరాధ రుసుంతో మే 20 వరకు, రూ.500 అపరాధ రుసుంతో మే 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.



# అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి

**ఆదిలాబాద్,మార్చి10(తెలంగాణవీణ):**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. బజార్ హత్నూర్ మండలంలోని మోర్‌కండి గ్రామానికి చెందిన రాజేశ్వర్ కూతురు లాలిత్య చక్రం 9వ తరగతి చదువుతున్నది. ఆదివారం రాత్రి తోటి విద్యార్థులతో కలిసి భోజనం చేసి నిద్రపోయింది. ఉదయం విద్యార్థులంతా నిద్రలేచినప్పటికీ ఆమె.. మేల్కొనకపోవడంతో ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. దీంతో విగతజీవిగా మారిన లాలిత్యను చూసిన ఉపాధ్యాయులు పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ భీమేష్ వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బోథ్ దవాఖానకు తరలించారు. కాగా, లాలిత్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. అయితే అనారోగ్యంపై పాఠశాల సిబ్బంది తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.



# గ్రూప్-1 పరీక్షల ఫలితాలు విడుదల

**హైదరాబాద్,మార్చి10(తెలంగాణవీణ):**

ఎట్టకేలకు తెలంగాణ గ్రూప్-1 పరీక్షల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. మెయిన్స్ పరీక్షల ప్రొవిజనల్ మార్కులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులు లాగిన్ వివరాలతో మార్కులు చూసుకోవచ్చని పేర్కొంది. 563 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. గతేడాది అక్టోబర్ చివరివారంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగ్గా.. 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

G9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**యాదగిరిగుట్ట,మార్చి10(తెలంగాణవీణ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా యాగశాలలో నిర్వహిస్తున్న మహాపూర్ణాహుతికి హాజరయ్యారు. అదేవిధంగా చక్రతీర్థ స్నానంలో పాల్గొన్నారు. అంతకుముందు కొండపైన వీవీఐపీ అతిథి గృహ వద్దకు చేరుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి బ్యాటరీ వాహనంపై స్వామివారి మాడ వీధుల గుండా స్వయంభు పంచనరసింహస్వామి వారి దర్శించుకునేందుకు ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ ఉత్తర దిశలో ఏర్పాటు చేసిన యాగశాలలకు వెళ్లి పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం గర్భగుడిలో స్వయంభు నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



# అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ హాజరు

## గవర్నర్ ప్రసంగం రోజు..బడ్జెట్ రోజు వస్తారు

## వెల్లడించిన వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,మార్చి10(తెలంగాణవీణ):**

ఈ అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. తొలిరోజు ఉభయసభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. గవర్నర్ ప్రసంగానికి కెసిఆర్ హాజరవుతారని చెప్పారు. బడ్జెట్ ప్రసంగంలోనూ కేసీఆర్ పాల్గొంటారని వెల్లడించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్.. మీడియాతో చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎల్లుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారని తెలిపారు. తర్వాత కొన్ని కార్యక్రమాలకు కూడా కేసీఆర్ వస్తారని పేర్కొన్నారు. కానీ కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడమే మంచిదని ఒక కొడుకుగా తన అభిప్రాయమని చెప్పారు. కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్‌లో ఎవరూ సరిపోరని అన్నారు. వాళ్ల పిచ్చి మాటలు, పనికిమాలిన దూషణలు, కారుకూతలు వినడానికి కేసీఆర్ రావద్దనేది కొడుకుగా తన అభిప్రాయమని వివరించారు.బీఆర్ఎస్ సభకు వరంగల్ అనువైన ప్రాంతమని కేటీఆర్ తెలిపారు. అన్ని రకాల రవాణా సదుపాయం ఉందని పేర్కొన్నారు.

# అందమైన భామతో కలిసి స్టేడియంలో మెరిసిన చాహల్



భార్య ధనుశ్రీతో అధికారికంగా విడాకులు తీసుకున్న తరువాత టీమ్ ఇండియా లెగ్ స్పిన్నర్ యుజువేంద్ర చాహల్ ఒంటరి జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. కానీ ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ ఫైనల్ మ్యాచ్‌లో ఓ అందమైన భామతో హుషారుగా కన్పించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ ఫోటోలు, వీడియో వైరల్ అవుతున్నాయి. ఈ అందమైన భామ ఎవరనే చర్చ నడుస్తోంది. దుబాయ్ వేదికగా ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా విజయంతో పాటు మరో దృశ్యం చర్చనీయాంశంగా మారింది. భార్య ధనుశ్రీతో విడాకులు తీసుకున్న తరువాత నిన్న ఒక్కసారిగా స్టేడియంలో మెరిశాడు. అది కూడా ఓ అందమైన భామతో కలిసి. అమ్మాయి పక్కన కూర్చుని మ్యాచ్ ఆసాంతం ఎంజాయ్ చేశాడు. చాహల్ పక్కన ఉన్న అమ్మాయి ఎవరనే చర్చ మొదలైంది. ఈ ఫోటోలు, వీడియోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఈ బ్యూటీతో డేటింగ్ చేస్తున్నాడంటూ ఊహాగానాలు వస్తున్నాయి. అసలీ అందమైన భామ ఎవరు..ఏమా కథ. ఈ అమ్మాయి పేరు ఆర్‌జే మహ్వాష్. సోషల్ మీడియాలో కంటెంట్ క్రియేట్ చేస్తుంది. ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో ఆమె వాయిస్‌కు డిమాండ్ ఉంది. బిగ్‌బాస్, నెట్‌ఫ్లిక్స్‌లో సిరీస్ చేసేందుకు ఆఫర్ కూడా వచ్చిందని తెలుస్తోంది. సెక్షన్ 108 సినిమా ఈమెనే నిర్మించింది. ధనుశ్రీతో విడాకుల తరువాత యుజువేంద్ర చాహల్ ఈమెతో సన్నిహితంగా ఉంటున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఇద్దరి డేటింగ్ గురించి వార్తలు శరవేగంగా వ్యాపిస్తున్నాయి. గత ఏడాది క్రిస్మస్ విందులో కూడా ఇద్దరూ కలిసి కన్పించారు. ఉత్తరప్రదేశ్ అలీగఢ్ యూనివర్శిటీలో డిగ్రీ చేసిన ఆర్‌జే మహ్వాష్ ఆ తరువాత ఢిల్లీలోని జామియా మిల్లియా యూనివర్శిటీలో మాస్ కమ్యూనికేషన్ పీజీ చేసింది. రేడియో జాకీగా కెరీర్ ప్రారంభించిన ఆర్‌జే మహ్వాష్ భారీగా అభిమానుల్ని సంపాదించుకుంది.




## 25 ఏళ్ల కిందట ఓటమికి భారత్ ప్రతీకారం

### 37 ఏళ్ల తర్వాత ఫైనల్ లో న్యూజిలాండ్ పై విజయం

### ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ విజేతగా భారత్ పలు రికార్డులు

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన భారత్ పలు రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. ముఖ్యంగా 25 ఏళ్ల కిందట ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ముఖ్యంగా 37 ఏళ్ల తర్వాత భారత జట్టు ఐసీసీ ఫైనల్ లో న్యూజిలాండ్ పై విజయం సాధించింది. 1988లో రవి శాస్త్రి కెప్టెన్సీలో భారత్ నెగ్గిన తర్వాత మరో ఐసీసీ ఫైనల్ లో కివీస్ పై నెగ్గడం ఇదే తొలిసారి. 1988లో షార్జా లో జరిగిన ఐసీసీ ఫైనల్ లో భారత్ కు విజయాన్ని అందించిన కెప్టెన్ గా రవిశాస్త్రి నిలిచాడు. ఆ తర్వాత మూడున్నర దశాబ్దాల అనంతరం ఓ ఐసీసీ ఈవెంట్ ఫైనల్లో కివీస్ ను రోహిత్ శర్మ సారథ్యంలోని భారత్ చిత్తు చేసింది.ఈ ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో లీగ్ దశలోనూ కివీస్ ను భారత్ మట్టి కరిపించింది. 2003 వన్డే వరల్డ్ కప్ లో గంగూలీ నేతృత్వం లోని జట్టు విజయం అనంతరం న్యూజిలాండ్ పై భారత్ నెగ్గిన ఐసీసీ టోర్నీ మ్యాచ్ ఇది కావడం విశేషం. తాజాగా ఆదివారం ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ లో మరో బంతులు మిగిలి ఉండగానే నాలు వికెట్ల తేడాతో రోహిత్ కెప్టెన్సీలో విజయం దక్కింది. దాంతో 2000 సంవత్సరంలో ఐసీసీ చాంపియన్ ట్రోఫీ ఫైనల్ భారత్ కు ఎదురైన ఓటమికి 25 ఏళ్ల తర్వాత ప్రతీకారం తీర్చుకున్నట్లు అయింది. సౌరవ్ గంగూలీ అనంతరం రెండు దశాబ్దాలుగా ఐసిసి టోర్నీలో కివీస్ పై భారత్‌కు విజయాలు దక్కలేదు. మరోవైపు రోహిత్ కెప్టెన్సీలో భారత్ వరుసగా రెండో మేజర్ ఐసీసీ టోర్నీని తమ ఖాతాలో వేసుకుంది. గత ఏడాది టి20 వరల్డ్ కప్ నెగ్గిన భారత్, అనంతరం జరిగిన ఐసిసి ఛాంపియన్ ట్రోఫీ ని ముద్దాడింది. ఎలాంటి ఓటమి లేకుండా రెండు ఐసీసీ టోర్నీలు (టీ20 వరల్డ్ కప్ 2024, చాంపియన్స్ ట్రోఫీ 2025) అందించిన కెప్టెన్‌గా రోహిత్ నిలిచాడు.మరోవైపు న్యూజిలాండ్ ను చూసి క్రికెట్ ప్రేమికులు జాలి చూపుతున్నారు. 2015, 2019 వన్డే వరల్డ్ కప్ లలో ఫైనల్స్ లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ చేతిలో ఓటమి పాలైంది. తాజాగా భారత్ చేతిలో ఓటమితో మరో ఐసీసీ మేజర్ ట్రోఫీని కివీస్ కోల్పోయింది. గత కొన్నేళ్లుగా నిలకడగా, మంచి ప్రదర్శన చేస్తున్న జట్లలో న్యూజిలాండ్ ఒకటి. కానీ టైటిల్ రేసులో తడబడి వరుస ట్రోఫీలు కోల్పోతుంది. కానీ జెంటిల్మెన్ గేమ్ లో వాళ్ల స్ఫూర్తి, స్పోర్టివ్ స్పిరిట్ క్రికెట్ ప్రేమికులు ఎన్నటికీ మరిచిపోరు.

## ఐపీఎల్ సీజన్ నుంచి తప్పుకున్న హ్యారీ బ్రూక్

### హ్యారీ బ్రూక్‌పై బ్యాన్ పడే అవకాశం



ఐసీసీ ఛాంపియన్స్ 2025 ట్రోఫీ ఘనంగా ముగిసింది. మరో 12 రోజుల్లో మెగా లీగ్ ఐపీఎల్ 2025 అభిమానులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో దిల్లీ క్యాపిటల్స్‌కు ఊహించని షాక్ తగిలింది. ఓ స్టార్ ప్లేయర్ జట్టుకు దూరం కానున్నాడు. ఈ ఐపీఎల్ సీజన్ నుంచి తాను తప్పుకుంటున్నట్లు ఇంగ్లాండ్ స్టార్?బ్యాటర్?హ్యారీ బ్రూక్ తెలిపాడు. తదుపరి సిరీస్‌ల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్రూక్ పేర్కొన్నాడు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు క్షమాపణలు కూడా చెప్పాడు. అయితే ఆ మధ్య జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో రూ.6.25 కోట్ల భారీ ధరకు బ్రూక్‌ను దిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. పైగా బ్రూక్.. డబ్బులు పెట్టిన కొనుగోలు చేశాక ఐపీఎల్ నుంచి వైదొలగడం ఇది వరుసగా రెండో సారి. గత సీజన్ లోనూ వ్యక్తిగత కారణాలతో దూరమయ్యాడు.బీసీసీఐ కొత్త రూల్స్ ప్రకారం.. వేలంలో అమ్ముడుపోయిన ప్లేయర్, ఆ తర్వాత ఐపీఎల్ నుంచి తప్పుకోకూడదు. ముఖ్యంగా సరైన కారణంగా లేకుండా తప్పుకుంటే అతడిపై రెండేళ్ల నిషేధం పడుతుంది. కాబట్టి హ్యారీ బ్రూక్‌పై బ్యాన్ పడే అవకాశం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఓటమి నేపథ్యంలో ఇంగ్లాండ్ వైట్ బాల్ కెప్టెన్సీకి జోస్ బట్లర్ రాజీనామా చేశాడు. అతడి స్థానంలో బ్రూక్ కొత్త కెప్టెన్ గా ఎంపికయ్యే అవకాశం ఉంది. అందుకే అతడు జట్టు కోసం ఇప్పుడు ఐపీఎల్ ను వదులుకునేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.






## రోహిత్‌కు హగ్ ఇచ్చి అనుష్క శర్మ కంగ్రాట్స్

ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన భారత జట్టులో ఆసక్తికర పరిణామాలు కనిపించాయి. తన భార్య రితికా, కుమార్తెతో కలిసి రోహిత్ శర్మ సెలబ్రేట్ చేసుకుంటుంటే బాలీవుడ్ హీరోయిన్, విరాట్ కోహ్లీ భార్య అనుష్క శర్మ వీరి సెలబ్రేషన్లో భాగమయ్యారు. టీమిండియాను ఛాంపియన్ గా నిలిపిన రోహిత్ శర్మకు అనుష్క శర్మ హగ్ ఇచ్చి, కంగ్రాట్స్ చెప్పారు. అనుష్క ఏదో చెప్పడంతో రోహిత్ శర్మ సైతం గట్టిగా నవ్వేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జడేజా విన్నింగ్ షాట్ కొట్టిన అనంతరం మొదట కోచ్ కన్సల్టెంట్ అభిషేక్ నాయర్ తో కలిసి డ్రెస్సింగ్ రూము డగౌట్ లో విరాట్ కోహ్లీ విజయాన్ని సెలబ్రేట్ చేసుకున్నాడు. వెంటనే భారత ఆటగాళ్లు దుబాయ్ స్టేదయంలోకి వెళ్లి తమదైన రీతిలో డ్యాన్సులు చేస్తూ.. సహచర ఆటగాళ్లను లిఫ్ట్ చేసి తమ ఆనందాన్ని పంచుకుంటూ విజయాన్ని ఆస్వాదించారు. ఆ సమయంలో రోహిత్ శర్మ వికెట్ పట్టుకుని కనిపించాడు. వెంటనే కోహ్లీ సైతం ఓ వికెట్ తీసుకోగా.. ఈ ఇద్దరూ స్టార్ బ్యాటర్లు వికెట్లతో దాండియా ఆడుతూ సరదాగా కనిపించారు. గత ఏడాది టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో విజయం అనంతరం కోహ్లీ, రోహిత్ ఎంతగా భావోద్వేగానికి లోనయ్యారో క్రికెట్ ఫ్యాన్స్ అంతా గమనించారు. వరుసగా రెండో ఐసీసీ టోర్నీలో భారత్ విజయం సాధించడంతో దిగ్గజ ఆటగాళ్లు అయిన రోహిత్, కోహ్లీలు చిన్నపిల్లల్లా మారిపోయి మైదానంలో స్టెప్పులేస్తూ.. వికెట్లతో దాండియా సైతం ఆడుతూ గతంలో ఎన్నడూ చూడనంత ఉత్సాహంగా కనిపించారు. 2019 వన్డే వరల్డ్ కప్ అనంతరం వీరి మధ్య విభేదాలు తలెత్తాయని ప్రచారం జరిగింది. సోషల్ మీడియా అకౌంట్లలోనూ పరస్పరం అన్‌ఫాలో చేసుకోవడంతో ఆ వదంతులకు మరింత బలం చేకూరింది. కానీ గత వన్డే వరల్డ్ కప్ సమయానికి వీరి మధ్య విభేదాలు తొలగిపోయాయి. జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న కీలక ఆటగాళ్లు కావడంతో కఠిన పరిస్థితులను ఎదుర్కొన్న వీరు రోకో ద్వయంగా మారారు. రోహిత్, కోహ్లీలో ఎవరో ఒకరు నిలబడ్డారంటే టీమిండియా పరుగుల ప్రవాహాన్ని ఆపలేం అనేలా మార్చేశారు. టీ20 వరల్డ్ కప్ విజేతగా నిలిచాక రోహిత్, కోహ్లీలు భావోద్వేగానికి లోనై కంటతడి పెట్టడం అభిమానులను సైతం కదిలించింది. తాజాగా వారి సెలబ్రేషన్ వీడియలో సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నాయి.

# మరికొన్నేళ్ల పాటు వన్డేలు ఆడతా

## మా గురించి దుష్ప్రచారం చేయొద్దు

## టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం జరుగుతోంది. కీలకమైన మ్యాచ్ లో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సొంతం చేసుకున్న రోహిత్ శర్మ తన కెరీర్ ప్లాన్ పై స్పందించాడు. తాను వన్డే ఫార్మాట్ నుంచి రిటైర్ కావడం లేదని స్పష్టం చేశాడు. తాను రిటైర్ అవుతున్నానంటూ దుష్ప్రచారం చేయవద్దని సైతం రోహిత్ శర్మ సూచించాడు. మరికొన్నేళ్ల పాటు వన్డేలు ఆడతానని చెప్పడంతో 2027 వన్డే వరల్డ్ కప్ నెగ్గడమే రోహిత్ శర్మ బిగ్ టార్గెట్ అని హాట్ టాపిక్ అవుతోంది.మాకు మద్దతు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. దుబాయ్ మాకు హోమ్ గ్రౌండ్ కాదు కానీ ప్రేక్షకుల మద్దతుతో దీన్ని మా హోమ్ గ్రౌండ్‌గా మార్చారు. ఈ విజయం చాలా సంతృప్తినిచ్చింది. మా స్పిన్నర్లపై ఎన్నో చాలా అంచనాలు ఉన్నాయి. అందుకు తగ్గట్లుగా వారు రాణించారు. మంచి బౌలింగ్‌తో టోర్నీకి వచ్చాం. కేఎల్ రాహుల్ స్థిరంగా ఉన్నాడు. నిలకడగా ఆడుతూ ఒత్తిడికి ఎప్పుడూ భయపడలేదు. ఒత్తిడిలో తను సరైన షాట్లను ఎంచుకుంటాడు. బ్యాటర్లు కీలక సమయంలో రాణించి పరుగులు చేశారు. వరుణ్ చక్రవర్తిలో ఏదో తెలియని మ్యాజిక్ ఉంది. ఇలాంటి పిచ్‌లపై ఆడితే జట్టులో కచ్చితంగా వరుణ్ లాంటి ఆటగాళ్లు ఉండాలని కెప్టెన్ కోరుకుంటాడు. మొదట్లో ఆడకపోయినా, తరువాత అవకాశాలు సద్వినియోగం చేసుకుని వికెట్ల వేట కొనసాగించాడు. మాకు ఎంతో మద్దతు తెలిపిన అభిమానుకు థ్యాంక్స్. వారికి మా అందరి తరఫున కృతజ్ఞతలు. 'గతంలో వరల్డ్ కప్ ముందు అప్పటి కోచ్ రాహుల్ ద్రావిడ్ తో మాట్లాడా. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు సైతం కోచ్ గౌతం గంభీర్ తో నా బ్యాటింగ్ గురించి మాట్లాడాను. భిన్నంగా ట్రై చేయాలని, జట్టు కోసం నా శైలిని మార్చుకుని మొదట్నుంచీ దూకుడుగా ఆడాలని చర్చించా. కొన్ని ప్రయోగాలు చేసినప్పుడు అన్ని ఫలితాలు మనకు అనుకూలంగా రావు. స్వభావాన్ని బట్టి అర్థం చేసుకుని ఆడటం కాకుండా, అటాకింగ్ మోడ్ లోకి వెళ్లాను. జట్టు ప్లాన్ ప్రకారం చాలా వరకు అమలు చేశాం. మాకు బ్యాటింగ్ లో డెప్త్ ఉంది. 5, 6 వికెట్లు తరువాత సైతం జడేజా బ్యాటింగ్ కు వస్తాడు. దాంతో చివర్లో వాళ్లు ఫినిష్ చేస్తారని గట్టిగా నమ్మేవాడ్ని. అందువల్లే చాలా మ్యాచ్ లలో వేగంగా ఆడేందుకు ప్రయత్నించి వికెట్లు సమర్పించుకున్నానని' రోహిత్ శర్మ తెలిపాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో మొదట న్యూజిలాండ్ ను 50 ఓవర్లలో 7 వికెట్లకు 251కే కట్టడి చేసిన భారత్ మరో 6 బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేదించింది. ఛాంపియన్స్ ట్రోఫీని మూడు సార్లు నెగ్గిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించింది. గంగూలీ కెప్టెన్సీలో ఒకసారి, ధోనీ సారథ్యంలో ఒకటి, తాజాగా రోహిత్ శర్మ మూడో కప్ అందించాడు.

## 140 కోట్ల మంది భారతీయులకు అభినందనలు-సోషల్ మీడియా వేదికగా గౌతమ్ గంభీర్ పోస్ట్

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా విజేతగా నిలిచింది. మెగా టోర్నీలో మరే జట్టుకు సాధ్యం కాని రీతిలో అత్యధికంగా మూడోసారి టైటిల్ నెగ్గి తీన్‌మార్ కొట్టింది. విశ్వవేదికపై మువ్వెన్నెల జెండాను మరోసారి రెపరెపలాడించింది. ఆదివారం జరిగిన ఉత్కంఠ పోరులో అద్వితీయమైన ప్రదర్శనతో టీమిండియా 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. ఈ విజయం వెనుక టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర ఎంతో ఉంది. అతని నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వచ్చినా.. కోచ్‌గా గంభీర్ ఏ మాత్రం వెనుకడుగు వేయలేదు.ఈ టోర్నీకి ఐదుగురు స్పిన్నర్లను ఎంపిక చేసి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. ఐదుగురు స్పిన్నర్లు ఎందుకంటూ మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పించినా.. తుది జట్టులో నలుగురు స్పిన్నర్లను ఆడించి ఫలితాన్ని రాబట్టాడు. కేఎల్ రాహుల్ బ్యాటింగ్ ఆర్డర్‌పై విమర్శలు వచ్చినా.. రిషభ్ పంత్‌ను ఆడించకపోవడాన్ని తప్పుబట్టినా గంభీర్ పట్టించుకోలేదు. కోచ్‌గా తాను చేయాల్సింది చేశాడు. ఈ టోర్నీ ఆసాంతరం ఎలాంటి భావోద్వేగాలను ప్రదర్శించకుండా ప్రశాంతంగా ఉంటూ జట్టును జగజ్జేతగా నిలబెట్టాడు.హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన 9 నెలల కాలంలోనే ఐసీసీ టైటిల్ అందుకున్న గంభీర్.. ఓ చిరునవ్వుతో ఈ విజయాన్ని సెలెబ్రేట్ చేసుకున్నాడు. హెడ్ కోచ్‌గా తన బాధ్యతను మాత్రమే నిర్వర్తించానని సైలెంట్‌గా నిలబడిపోయాడు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

11 మంగళవారం మార్చి 2025

# సినిమా









## సినిమాలో అవకాశాలు తగ్గాయి యాడ్స్‌తోనే సంపాదిస్తున్నా : ప్రకాష్‌వారియర్

నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమస్ అయ్యింది.తర్వాత సినీరంగంలోకి నటిగా ఎంట్రీ ఇచ్చింది. కథానాయికగా ఆమె నటించిన ఫస్ట్ మూవీ సంచలన విజయం సాధించింది. ముఖ్యంగా అందులో ఆమె కనిపించిన సీన్స్ సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో దూసుకుపోయాయి. కట్ చేస్తే.. స్టార్ హీరోయిన్‌గా క్రేజ్ సొంతం చేసుకుంది. కానీ అం దం, అభినయం కట్టిపడేసిన ఈ బ్యూటీకి అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. ఆమె నటించిన చిత్రాలు డిజాస్టర్స్ కావడంతో నెమ్మదిగా అవకాశాలు తగ్గిపోయాయి. కానీ సోషల్ మీడియాలో గ్లామర్ ఫోజులతో మెంటలెక్కిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆ బ్యూటీ మాట్లాడుతూ.. తనకు ఎవరూ అవకాశాలు ఇవ్వడం లేదని.. కానీ తాను మాత్రం సోషల్ మీడియా పేజీల ద్వారా ఆదాయం సంపాదిస్తున్నానని తెలిపింది హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. ఒకే ఒక్క సినిమాతో మలయాళీ ప్రేక్షకుల హృదయాలను దోచుకున్న నటి ప్రియా ప్రకాష్ వారియర్. ఒమర్ లులు దర్శకత్వం వహించిన ఒరు అదార్ లవ్ చిత్రంలోని ఒక పాటలో కన్నుగీటుతూ కనిపించి ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది. ఆ తర్వాత నెట్టింట తెగ ట్రెండ్ అయ్యింది. అలాగే మలయాళంలో వరుస ఆఫర్స్ అందుకుంది. ఒక్క రోజులోనే లక్షలాది మంది ఆ నటిని ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అయ్యారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రకటనలు, ప్రమోషన్ ద్వారా దృష్టిని ఆకర్షించింది. దీనివల్ల స్టార్‌కు మంచి ఆదాయం వచ్చింది. ఈ విషయాన్ని ఆ స్టార్ స్వయంగా బహిరంగంగా చెప్పడంతో ఇప్పుడు అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా లేకపోయినా బ్రాండ్ల నుండి ప్రకటనలు వస్తున్నందుకు ఉపశమనం కలిగిస్తోందని తెలిపింది. కానీ తన లక్ష్యం మాత్రం సినిమాల్లో నటించడమే అని తెలిపింది.

## ఒకప్పుడు రూ. 2500 కోసం డ్యాన్స్ చేసిన బ్యూటీ

కోలీవుడ్ ఇండస్ట్రీ తండ్రి స్టార్ హీరో. ఇప్పటివరకు అనేక చిత్రాల్లో నటించి ాతనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తండ్రి బాటలోనే సినీప్రయాణం స్టార్ట్ చేసింది కూతురు. కథానాయికగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. కానీ ఆ తర్వాత ఊహించని విధంగా పవల్ ఫుల్ విలన్‌గా మారి సత్తా చాటుతుంది. ప్రస్తుతం కోట్లాకు యజమానిగా మారిన ఆమె.. ఒకప్పుడు రూ.2500 కోసం రోడ్డుపై డ్యాన్స్ చేసింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తమిళ్ స్టార్ బ్యూటీ వరలక్ష్మీ శరత్ కుమార్. స్టార్ హీరో శరత్ కుమార్ కూతురే ఆమె. తండ్రి సపోర్ట్ లేకుండానే సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి సెపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. నయనతార భర్త విఘ్నేశ్ దర్శకత్వం వహించిన పోడా పోడి సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చింది వరలక్ష్మి శరత్ కుమార్. ఆ తర్వాత తమిళంలో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. అయితే నటిగా ప్రశంసలు అందుకున్నప్పటికీ ఆఫర్స్ మాత్రం రాలేదు. దీంతో కొన్నాళ్లు సైలెంట్ అయిన ఆమె.. తర్వాత విలన్ పాత్రతో రీఎంట్రీ ఇచ్చింది. ముఖ్యంగా తెలుగులో విలన్ పాత్రలతోనే ఫేమస్ అయ్యింది. తెలుగు,తమిళం, మలయాళం, కన్నడ భాషలలో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది. డేరింగ్ నటిగా పేరు సంపాదించుకుంది. ఇటీవలే తన స్నేహితుడు నికోలాయ్ సచ్ దేవ్ ను ప్రేమించి పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకుంది. ఇదిలా ఉంటే.. ఇటీవల ఓ డ్యాన్స్ షోలో తన భర్తతో కలిసి పాల్గొంది వరలక్ష్మి. ఆ షోలో ముగ్గురు పిల్లల తల్లి డ్యాన్స్ చేయడం చూసి ఆశ్చర్యపోయింది. ఈ క్రమంలోనే ఆమె మాట్లుడుతూ.. తాను ఇప్పటివరకు ఎవరికీ చెప్పని రహస్యాన్ని చెబుతానని తెలిపింది. గతంలో తాను రోడ్డుపైనే డ్యాన్స్ చేసిన సందర్భాలు ఉన్నాయని తెలిపింది. రూ.2500 కోసం ఫస్ట్ టైం ఓ షో కోసం రోడ్డు మీద డ్యాన్స్ చేశానని తెలిపింది. రోడ్స్ మీద డ్యాన్స్ చేయడం ఎవరూ తప్పుగా భావించవద్దని తెలిపింది.






## రష్మికు మద్దతుగా నిలిచిన కొడవ

కొడవ హక్కుల పరిరక్షణ సంస్థ కొడవ నేషనల్ కౌన్సిల్ నటి రష్మిక మందన్న భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కొనసాగుతున్న రాజకీయ వివాదాల మధ్య ఆమెకు భద్రత కల్పించాలని కేంద్ర, కర్ణాటక హోం మంత్రులను కోరింది. నటి రష్మిక మందన్న కర్ణాటకలోని కొడవ కమ్యూనిటీకి చెందినవారు. ఆమె బేస్ కొడగు ప్రాంతం. ఆమె కొడవ వారసత్వం కారణంగా నటిని అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి గనిగ నటిపై తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ అభ్యర్థన చేసింది. రష్మిక కృషి, ప్రతిభతో గొప్ప పేరు తెచ్చుకుంది. కొందరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఆమెను అనవసరమైన రాజకీయ చర్చల్లోకి లాగుతున్నారని అధ్యక్షుడు నందినేర్వండ నాచప్ప ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమెను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఆమె ఎదుగుదలకు.. రాజకీయాలతో సంబంధం లేదని.. ఆమెను రాజకీయ నా యకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కొందరు వ్యక్తులు, కళాత్మక స్వేచ్ఛ గురించి తెలియక, ఆమెను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటకలోని మాండ్య నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రవికుమార్ గనిగ.. రష్మిక కన్నడ చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేసి బెంగళూరు అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి హాజరు కావడానికి నిరాకరించారని ఆరోపిస్తున్నారు. ఆమె 2010లో కన్నడ చిత్రం కిరిక్ పార్టీలో ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసిందని.. కానీ ఇప్పుడు ఎన్ని ఆహ్వానాలు ఇస్తున్నా ఆమె కర్ణాటకను సందర్శించడానికి నిరాకరిస్తుందని చెబుతున్నారు. రష్మికను ఒక కార్యక్రమానికి ఆహ్వానిస్తే కర్నాటక ఎక్కడ ఉందని అడిగిందని, ఆమెకు సరైన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రష్మికపై ఎమ్మెల్యే రవి విమర్శల నేపథ్యంతో వెంటనే భద్రత కల్పించాలని కోరారు నాచప్ప. రష్మిక ఇప్పటివరకు ఈ వివాదంపై ఎలాంటి స్పందన ఇవ్వలేదు. అయితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమెకు మద్దతుగా అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు.



## ప్రేమ వ్యాపారంగా మారితే.. విడిపోవడమే బేటర్ : తమన్నా

కాకముందే బెస్ట్ కపుల్స్ అనిపించుకున్నారు తమన్నా, విజయ్‌వర్మ. అయితే.. ఇప్పుడు హటాత్తుగా ఇద్దరూ విడిపోయారనే వార్తలు మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే.. ఈ విషయాన్ని వారు మాత్రం ధృవీకరించలేదు. అయితే.. ఇటీవలే ఓ కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ తమన్నా మాట్లాడిన మాటలు.. వారి బ్రేకప్‌కు బలాన్నిస్తున్నాయి. ప్రేమలో స్వేచ్ఛ ఉండాలి. కట్టడి ఉండకూడదు. ప్రేమలో ఎమోషన్స్ ఉండాలి. అంచనాలు ఉండకూడదు. అలా వుంటే అది ప్రేమకాదు. వ్యాపారం అవుతుంది. ఎప్పుడైతే ప్రేమ వ్యాపారంలా మారుతుందో.. అప్పుడు కలిసి ఉండటం కంటే విడిపోవడం బెటర్.' అంటూ స్పందించింది తమన్నా. ఆమె మాటలు విన్న వారంతా బ్రేకప్ విషయంపై ఓ అభిప్రాయానికి వచ్చేస్తున్నారు.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written